సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com


బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు 8


నూతన కార్మిక చట్టాలు




# మహాప్రభో...! జాబ్ కేలండర్‌పై అధికారిక ప్రకటన చేయండి ...


పాలిటీ ★ ఎకానమి ★ జాగ్రఫీ



కరెంట్ అఫైర్స్

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్
స్కాన్ చేయండి



బయాలజి




# మహాప్రభో...! జాబ్ కేలండర్‌పై అధికారిక ప్రకటన చేయండి...




**ఈ సృష్టిలో ప్రతి దానికి ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది. చివరకు మనిషి జీవితానికి కూడా..! కానీ రాజకీయ నాయకుల హామీలకు మాత్రం ఎక్స్‌పైరీ డేట్ ఉండదు. హామీలు, సమస్యలు ఎంత నానితే వారికి అంత మంచిది. మళ్ళీ మళ్ళీ చెప్పి ఆశలు కల్పించి అధికారాన్ని అందుకోవచ్చు. ఇలా ఎన్నటికీ ఎక్స్‌పైరీ డేట్ లేనిది నిరుద్యోగులకిచ్చే హామీలు. మమ్మలని గెలిపించండి, మేము అధికారములోనికి రాగానే ప్రతి జనవరి ఒకటిన జాబ్ కేలెండర్ ఇస్తాం.. అది కూడా మేమే ఇస్తాం" అంటూ నిరుద్యోగులతో ఓట్లు వేయించుకుంటారు..**

ప్రమాణ స్వీకారాలు అయిపోతాయి కాని నిరుద్యోగులకిచ్చిన హామీలు మరచిపోతారు. గట్టిగా గోల చేస్తే ఎలక్షన్ నాటికి అది కూడా కక్కుర్తిగా, మునిగిపోయినట్టు కనీసం నార్మ్స్ పాటించకుండా, రోస్టర్ పాయింట్లు సక్కగా చేయకుండా నోటిఫికేషన్లు జారీ చేస్తారు. ఈలోగా ఎన్నికల కోడ్ వచ్చేస్తుంది. నోటిఫికేషన్ కథ కంచికి చేరిపోతుంది. మరోసారి నిరుద్యోగి మోసపోతాడు. గత పాతికేళ్ళగా నిరుద్యోగుల కథ మాత్రం ఇలా కంచికి చేరదు.

ఇలా ఎందుకు? మన దేశం యువజనాభా ఎక్కువగా ఉన్న దేశం. దేశంలో ఏ సెంటర్‌లో చూసినా, కుప్పలు కుప్పలుగా యూత్‌గా కనపడతారు. కానీ వారికి పనిలేదు. కల్పించాల్సిన ప్రభుత్వాల ప్రాధాన్యతలు వేరుగా ఉంటున్నాయి. ఏ పనినైనా సమర్ధవంతంగా, బలంగా చేయగలిగేది యువతే. దేశ బరువుని మోసేది వీరే. ఇది పసిగట్టిన ప్రైవేటు కంపెనీలు పదినుండి పదిహేను వేలు మాత్రం ఇచ్చి బండచాకిరి చేయించుకుంటున్నాయి. కానీ ప్రభుత్వాలు మాత్రం యువత సమర్ధతను, చురుకుదనాన్ని ఉపయోగించుకోవటంలో విఫలం అవుతున్నాయి. ప్రభుత్వాలు ఏమని ఊదరగొడుతున్నాయంటే, "పెట్టుబడులు తెస్తున్నాం, కంపెనీలు వస్తున్నాయి, యువతకు ఉపాధి కల్పిస్తాం"అని. కానీ ఈ సాఫ్ట్‌వేర్ కంపెనీలిచ్చే ఉద్యోగాలకు, యువత కోరుకుంటున్న ఉద్యోగాలకు సంబంధం లేదు. ఎన్ని కంపెనీలు తెచ్చినా, అందులో ఇచ్చే జీతాలు తక్కువ. అవి స్థిరం లేని ఉద్యోగాలు. ఇది ప్రభుత్వాలు గమనించాలి. ఎన్ని కంపెనీలు వచ్చినా, తెచ్చినా, అవి కల్పించే ఉద్యోగాల కన్నా ప్రభుత్వాలు ఇచ్చే ప్రభుత్వ ఉద్యోగాల ముందు దిగతుడుపే! ఇన్ని లక్షల మందికి ఉద్యోగాలు ఎలా ఇస్తాము? అని ప్రభుత్వాలు అనుకోవచ్చు గాక, కానీ మరి హామీలు ఎలా ఇచ్చారు? అయినా నిరుద్యోగ యువత మిమ్మలను ఏమనడం లేదు. క్రమబద్ధంగా ప్రతి జనవరి ఒకటో తేదీన ఎన్ని ఖాళీలుంటే అన్ని ఖాళీలను నోటిఫికేషన్ ఇవ్వండి, మా కష్టమేదో మేం పడతాం అంటున్నారు పాపం. ఎంతో విలువైన యుక్తవయస్సులో ఒక రెండేళ్ళు, మూడేళ్ళు దీనికి కేటాయిస్తాము. ఒకవేళ సాధించలేకపోతే, ప్లాన్ బికి వెళతాము.

**ఒక్కో నోటిఫికేషన్‌కి సగటున ఆరేడేళ్ళు :** జాబ్ కాలెండర్ ఇస్తారో లేదో తెలియదు. అధికారికంగా చెప్పరు. వీరీవీరీ గుమ్మడి పండు. వీరిపేరేమి? అన్నట్లు అయోమయంలో ఉండిపోవాల్సి వస్తోంది. ప్రజా ప్రతినిధుల నుండి కాని ఛైర్మన్‌ల నుండి గాని కేలండర్ గురించి ఒక్క అధికారిక ప్రకటన అస్సలు చేయరు. ఉచిత పథకాల గురించి ఊదరగొడతారు. ఖజానా మొత్తం పథకాలకి తావిస్తారు. జనాలు సోమరులవుతారు. పనివ్వండి! మహాప్రభో మేము రాత్రి పగలు కష్టపడి పనిచేస్తాం అనే యువతను నిర్లక్ష్యం చేస్తారు. జీవితంలో అత్యంత విలువైనదేమిటో తెలుసా?

**రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వాలు జాబ్ కేలండర్ ఇస్తామని ప్రకటించి అధికారానికి వచ్చాయి. కానీ ఇంతవరకు కేలండర్‌ల గురించి ఎలాంటి అధికారిక ప్రకటనలు వెలువడలేదు. ఉచిత పథకాల గురించి ఊదరగొట్టి ఖజానా మొత్తం ఈ పథకాలకి కేటాయించి జనాలను సోమరులను చేస్తున్నారు, కానీ పనివ్వండి! మహాప్రభో మేము రాత్రి పగలు కష్టపడి పనిచేస్తాం అనే యువతను మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు.**



అవకాశం, ఒక్క అవకాశం. ఆ అవకాశం వల్లే, అది కూడా సకాలంలో రావడం వల్లే ఈ రోజున ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారున్నారు. అసలు అవకాశమే రాకపోతే, అనుకున్న సమయానికి ఉద్యోగ ప్రకటనలు రాకపోతే, అవకాశం ఎక్కడిది? నిరూపించుకొనుడు ఎక్కడిది!? ఉభయ తెలుగు రాష్ట్రాలలో గత ప్రభుత్వాలిచ్చిన ఉద్యోగ ప్రకటనల తాలూకా రిక్రూట్‌మెంట్‌లు జరిగాయి. సంతోషం. వేలవేల ధన్యవాదాలు ఇరు ప్రభుత్వాలకి చెబుదాం. సరే ఇక ఇపుడు ఇరు ప్రభుత్వాలు అధికారాలకి వచ్చి కొంచెం అటూ-ఇటూగా రెండేళ్ళు కావస్తుంది. ఇరు ప్రభుత్వాలు కూడా జాబ్ కేలండర్ ఇస్తామని ప్రకటించి అధికారానికి వచ్చాయి.

కానీ ఇంతవరకు కేలండర్‌ల గురించి అధికారిక ప్రకటనలు వెలువడటం లేదు. కళ్ళల్లో కన్నీళ్ళు నింపుకొని ఇరు రాష్ట్రాల యువత ఆశగా, జాబ్ కేలండర్‌ల కొరకు ఎదురుచూస్తున్నారు. దీనికి నిదర్శనమే ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీకొస్తే నిరుద్యోగ యువత జాబ్ కేలండర్ కొరకు చేసిన నినాదాలు ఇంకా చెవిలో మార్మోగుతునే ఉన్నాయి. ప్రభుత్వం గ్రహించే ఉండాలి. అలానే ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత మంత్రివర్యులు గతంలో యువగళం పాదయాత్రలో జనవరి ఒకటిన కేలండర్ ఇస్తామని ప్రకటించియున్నారు. మాట నిలబెట్టుకోవాలి. లేదా కేలండర్ ఎప్పుడిస్తారో? ఎందుకు లేట్ అవుతున్నదో ఖచ్చితంగా ఒక అధికారిక ప్రకటన జారీ చేయాలి. నిరుద్యోగ యువత కోరుకుంటున్నది ఇదే.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చాలా రోజుల వరకు, అంటే కొన్ని నెలల వరకు (గౌతమ్ సవాంగ్ రాజీనామా అనంతరం) ఎపిపిఎస్సీకి ఛైర్మన్‌ని నియమించలేదు. తదుపరి రిటైర్డ్ ఐపిఎస్ అనురాధ మేడం గారిని నియమించారు. ఈ సంవత్సరం అక్టోబరు రెండో వారంలో మేడం పదవీ విరమణ చేసారు. మళ్ళీ రెండు నెలల నుండి ఎపిపిఎస్సికి పూర్తికాల ఛైర్మన్ లేరు. ఎఫ్.ఎ.సి.తో నెట్టుకొస్తున్నారు. అలానే మొత్తం తొమ్మిది మంది మెంబర్లకి మూడు ఖాళీలున్నాయి. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు ఇరవై లక్షల ఉద్యోగాల కల్పన ఎలా జరుగుతుంది? నోటిఫికేషన్‌ల జారీ, పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలకి సంవత్సరాలు-సంవత్సరాలు తీసుకుంటూపోతే యువతకి వయసు దాటిపోతుంది. ఏజ్ దృష్ట్యా అనర్హులవుతున్నారు. గవర్నమెంట్ గమనించాలి.

కంపెనీలు, పెట్టుబడులు, గ్లోబల్ సమ్మిట్‌లు అంటూ ప్రభుత్వాలు చేస్తోన్న కార్యనిర్వహణ మంచిదే. అయితే స్థానిక యువతకు వానితో జాబులు దొరకవు. ఎందుకంటే కంప్యూటర్ స్కిల్స్ మనకు కాలేజ్ లెవల్లో ఎవ్వరూ నేర్పలేదు. క్షేత్రస్థాయిలో కార్యచరణ సరిగ్గా లేదు. మరి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు అందిపుచ్చుకోవటం ఎలా కుదురుతుంది? గ్రౌండ్‌లెవల్లో రియాలిటీ వేరుగా ఉంది. బెంగుళూరులోనో, హైదరాబాద్‌లోనో ఉన్న సాఫ్ట్‌వేర్‌కంపెనీల్లో పనిచేస్తున్న స్థానిక యువత నెంబర్ చాలా తక్కువ. ప్రభుత్వాలు ఇది అర్థం చేసుకోవాలి.

రీసెంట్‌గా ఒక వీడియో చూసాను. హృదయం ద్రవించింది. కొంతమంది యువత తమకు ఉద్యోగాలు కల్పించమని హోంశాఖామంత్రిని వేడుకుంటున్న దైన్యస్థితి. ఎందుకంటే ఉద్యోగాల మీద ఆధారపడే అనేక సామాజిక సమస్యలకు జవాబు దొరుకుతుంది. ఎపిపిఎస్సికి సంబంధించి 2018 గ్రూప్-1, 2023 గ్రూప్-1 మరియు గ్రూప్-2లు న్యాయస్థానంలో ఉన్నాయి. ఇందులోని యువత అనుభవిస్తున్న క్షోభ అంతా ఇంతా కాదు. చెప్పుకుంటే కన్నీళ్ళు కాలువల్లా ప్రవహిస్తాయి. ఉద్యోగ ప్రకటనలు ఇచ్చేటప్పుడే ఒకటికి పదిసార్లు క్లారిటీగా చూసుకొని భవిష్యత్తులో న్యాయ వివాదాలకి ఆస్కారం లేకుండగ ఇచ్చి ఉంటే నిరుద్యోగ యువతకు ఈ దుస్థితి వచ్చేది కాదు.

వయసుకొచ్చిన తమ బిడ్డ ఏ ఉద్యోగం లేకుండా తమ ముందే తిరుగుతుంటే, ఆ తల్లిదండ్రుల మనోవేదనకు మనసు మూగగా రోదిస్తుంది. ఇంకెన్నాళ్ళు చదువుతావు బిడ్డా అని అమ్మానాన్నలు ప్రశ్నిస్తుంటే, వారికర్థంకాని సబ్జెక్టుని చెప్పటానికి మనవద్ద సమాధానం ఉండదు. విశాఖపట్నంలో, గుంటూరులో, హైదరాబాద్‌లో, వరంగల్‌లో, తిరుపతిలో, కర్నూల్‌లో ఇలా ప్రతిచోట ప్రతి లైబ్రరీలో సంవత్సరాల నుండి పోటీ పరీక్షలకి ప్రిపేరవుతున్నారు. ప్రభుత్వానికి వేడుకొనేది ఒక్కటే.."ప్లీజ్! ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు జాబ్ కేలండర్ ఇవ్వండి"



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నేవల్ అకాడమీ ఎగ్జామినేషన్ (1) 2026

నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నేవల్ అకాడమీ ఎగ్జామినేషన్ (1) 2026 (NDA & NA) నోటిఫికేషన్‌ను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 394 ఖాళీలతో విడుదల చేసింది. ఇందులో పురుషులకు 370 పోస్టులు, మహిళలకు 24 పోస్టులను కేటాయించారు..

అర్హత కలిగిన అభ్యర్థులు డిసెంబర్ 30 వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష ద్వారా నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ నేవల్ అకాడమీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఖాళీల వివరాలు..

ఆర్మీలో పోస్టుల సంఖ్య: 208 (పురుషులకు 198 పోస్టులు, మహిళలు-10 పోస్టులు)

నావీలో పోస్టుల సంఖ్య: 42 (పురుషులకు 37 పోస్టులు, మహిళలకు 5 పోస్టులు)

ఎయిర్ ఫోర్స్‌లో పోస్టుల సంఖ్య: 92 (పురుషులకు 90 పోస్టులు, మహిళలకు 2 పోస్టులు)

గ్రౌండ్ డ్యూటీస్ (టెక్)లో పోస్టుల సంఖ్య: 18 (పురుషులకు 16 పోస్టులు, మహిళలకు 2 పోస్టులు)

గ్రౌండ్ డ్యూటీస్(నాన్ టెక్)లో పోస్టుల సంఖ్య: 10 (పురుషులకు 08 పోస్టులు, మహిళలకు 2 పోస్టులు)

నేవల్ అకాడమి(10o2 క్యాడెట్ ఎంట్రీ కేటగిరి స్కీమ్)లో పోస్టుల సంఖ్య: 24 (పురుషులకు 21 పోస్టులు, మహిళలకు 3 పోస్టులు)

పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులతో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత పొంది ఉండాలి. పురుషుల ఎత్తు 157 సెం.మీ, మహిళా అభ్యర్థుల ఎత్తు 152 సెం.మీ ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 16 1/2 నుంచి 19 1/2 ఏళ్ల వరకు ఉండాలి. 2007 జులై 1 కంటే ముందు 2010 జులై 1 తరువాత అభ్యర్థులు జన్మించిన వారు అనర్హులు. ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో డిసెంబర్ 30, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. ఇతరులకు ఫీజు లేదు.

రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.56,100 చొప్పున స్టైపెండ్ చెల్లిస్తారు. రాత పరీక్ష తేదీ ఏప్రిల్ 12, 2026. రాత పరీక్ష ఫలితాలు 2026 మే నెలలో విడుదలవుతాయి. ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ 2026 జూన్ నుంచి జులై వరకు జరుగుతాయి. ఎన్‌డీఏ 157వ కోర్సు 2027 జనవరి 1 నుంచి ప్రారంభమవుతుంది. ఎన్ఏ 119వ కోర్సు ప్రారంభ తేదీ: 2027 జనవరి 1 నుంచి ప్రారంభమవుతుంది.

యూపీఎస్సీ నిర్వహించే ఈ రాత పరీక్షలో మ్యాథమెటిక్స్ (300 మార్కులు), జనరల్ ఎబిలిటీ టెస్ట్ (600 మార్కులు) చొప్పున మొత్తం 900 మార్కులకు పరీక్ష ఉంటుంది. అన్ని సబ్జెక్టులకు ఆబ్జెక్టివ్ విధానంలో ప్రశ్నలు వస్తాయి. నెగటివ్ మార్కింగ్ ఉంటుంది.



# ఇండియన్ పాలిటీ

## భారత రాష్ట్రపతి ఎన్నిక

(గత సంచిక తరువాయి...)

- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎం.ఎల్.ఏ ఓటు విలువ 148కి సమానంగా (2012లో 14వ రాష్ట్రపతి ఎన్నికల ప్రకారం) ఉండేది. ఐతే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఈ విలువ మారింది.
- ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఎమ్ఎల్ఎ ఓటు విలువ 159 తెలంగాణ ఎమ్ఎల్ఎ ఓటు విలువ 132గా ఉంది.

**అత్యధికంగా ఓటు విలువ ఉన్న కొన్ని రాష్ట్రాలు**

- ఉత్తర ప్రదేశ్ - 208
- తమిళనాడు - 176
- జార్కండ్ - 176
- మహారాష్ట్ర - 175
- బీహార్ - 173

**అతి తక్కువ ఓటు విలువ ఉన్న రాష్ట్రాలు**


- సిక్కిం - 7
- మిజోరాం -8
- అరుణాచల్ ప్రదేశ్ -8
- నాగాలాండ్ - 9

**ఎం.పి.ల ఓటు విలువను గణించే పద్ధతి**

- ఎం.పి.ల ఓటు విలువ = $\frac{\text{మొత్తం రాష్ట్రాల శాసన సభ్యుల ఓటు విలువ}}{\text{ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సంఖ్య}}$
- ఎం.పి.ల ఓటు విలువ దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది. 2017లో 15వ రాష్ట్రపతి ఎన్నికల్లో ఎం.పి. ఓటు విలువ 708.
- రాష్ట్రపతి ఎన్నిక కావడానికి అభ్యర్థికి కోటా ఓట్లు రావాలి. కోటా అనగా మొత్తం పోలై చెల్లిన ఓట్లలో సగం కంటే ఎక్కువ. సూత్రపరంగా చెప్పాలంటే (Quota ) కోటా = $\frac{\text{మొత్తం పోలై చెల్లిన ఓట్లు}}{\text{ఎన్నిక కావలసిన సభ్యులసంఖ్య}}$ +1
- రాష్ట్రపతి ఎన్నికకు రెండు ప్రధాన సూత్రాలున్నాయి.

1. **ఏకరూపతా సూత్రం** (Principle of Uniformity, Equality)
2. **సామ్యతా సూత్రం** (Principle of Parity)

- మొదటి సూత్రం ప్రకారము రాష్ట్ర విధానసభ్యుని ఓటు విలువ ఆ రాష్ట్ర జనాభాపై ఆధారపడి ఉంటుంది. ప్రతి రాష్ట్రానికి ఓటు విలువ మారుతుంది.
- రెండవ సూత్రము ప్రకారము దేశంలోని ఎం.పి.ల ఓటు విలువ ఒకే విధంగా ఉంటుంది. రాష్ట్రాల వారిగా తేడాలుండవు.
- ఉదాహరణకు దేశంలోని మొత్తం ఎం.ఎల్.ఏ.ల సంఖ్య 4120, దేశంలోని మొత్తం ఎం.ఎల్.ఏల ఓటు విలువ 5,49,474
- దేశంలోని మొత్తం ఎన్నికైన ఎం.పి.ల సంఖ్య - 776




దేశంలోని మొత్తం ఎం.పి.ల ఓటు విలువ - 5,49,408

అంటే మొత్తం ఎం.ఎల్.ఏల ఓటు విలువ, మొత్తం ఎం.పి. ఓటు విలువతో దాదాపు సమానము. దీనినే ప్రిన్సిపుల్ ఆఫ్ పారిటీ అంటారు. రాష్ట్రాలకు, కేంద్రానికి రాష్ట్రపతి ఎన్నికలో సమాన ప్రాతినిధ్యం కల్పించడమే ఈ సూత్రాలను పాటించడానికి గల కారణం. అందుకే భారత రాష్ట్రపతి యావత్ జాతికి ప్రాతినిధ్యం వహిస్తారు.

**రాష్ట్రపతి ఎన్నిక**

- 2022 జూలై 18న రాష్ట్రపతి ఎన్నికలు జరగగా, ఓట్ల లెక్కింపు జూలై 21న జరగగా రాష్ట్రపతిగా ఎన్నిక కావాలంటే కావాల్సిన కోటా 5,28,491, ద్రౌపది ముర్ముకు 2,824 మొదటి ప్రాధాన్యత ఓట్లు (వాటి విలువ 6,76,803), ప్రతిపక్షాల అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు 1,877 తొలి ప్రాధాన్యత ఓట్లు (వాటి విలువ 3,80,177) వచ్చాయి. తొలి ప్రాధాన్యత ఓట్లు కోటా కంటే ఎక్కువగా ఓట్లు రావడంతో ముర్ము గెలిచినట్టు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటించాడు

**రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం** (Oath / Affirmation by the President)

- 60 వ నిభందన ప్రకారం పదవి బాద్యతలు చేపట్టే ముందు రాష్ట్రపతి, భారత ప్రధాన న్యాయమూర్తి (Chief Justice of India) ముందు ప్రమాణం చేస్తాడు.
- ప్రమాణంలో రాష్ట్రపతి ఈ విషయాలు శపథం చేస్తాడు:

1. తన పదవిని నిష్ఠతో నిర్వహిస్తానని (to faithfully execute the office).
2. భారత రాజ్యాంగాన్ని మరియు చట్టాలను కాపాడి, రక్షించి, పరిరక్షిస్తానని (to preserve, protect and defend the Constitution and the law).
3. భారత ప్రజల సేవ మరియు సంక్షేమానికి అంకితం అవుతానని (to devote himself to the service and well-being of the people of India).

**రాష్ట్రపతి పదవీ కాలం** (Term of Presidents Office)

- 56 నిభందన ప్రకారం రాష్ట్రపతి తన పదవిని స్వీకరించిన తేదీ నుంచి ఐదు సంవత్సరాలు పదవిలో ఉంటారు.
- ఐదు సంవత్సరాల గడువు ముగియకముందే ఆయన ఉపరాష్ట్రపతికి రాజీనామా పత్రం ఇచ్చి పదవి నుండి తప్పుకోవచ్చు.
- అలాగే, ఆయనను పదవి నుండి impeachment (అభియోగ ప్రాతిపదికన తొలగింపు) ప్రక్రియ ద్వారా కూడా తొలగించవచ్చు.
- అధ్యక్షుడు తన ఉత్తరాధికారి పదవిలోకి వచ్చే వరకు, ఐదు సంవత్సరాల కాలం ముగిసిన తర్వాత కూడా పదవిలో కొనసాగవచ్చు.
- ఆయన పునఃనిర్వచనానికి (re-election) అర్హుడు. ఎన్ని సార్లు కావాలంటే అన్నిసార్లు ఎన్నిక కావచ్చు.

**సత్య ఇర్గదిండ్ల**
**SATYA SIR APP , 9177323403**



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

**రైతుల పరపతి కార్డుల పథకం (కెసిసిఎస్ - కిసాన్ క్రెడిట్ కార్డ్ స్కీమ్) :**

నాబార్డ్ (జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు) రూపొందించిన నమూనా ఆధారంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని 1998 ఆగస్టులో ప్రవేశపెట్టారు. రైతులకు ఆర్థిక సహాయం చేయడం ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ రకాల ఋణ అవసరాలను తీర్చడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల నుండి చిన్న, సన్నకారు, ఉపాంత రైతులు, కౌలు రైతులు వారి పంట సేద్యానికి వ్యవసాయ ఉత్పాద కాల కొనుగోలు, నిర్వహణకు కావలసిన స్వల్పకాలిక ఋణాలను అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం.

**కెసిసికి అర్హత :**

- కిసాన్ క్రెడిట్ కార్డు పొందేందుకు అర్హత ప్రమాణాలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) ద్వారా నిర్ధేశించబడినాయి.
- వ్యక్తిగత యజమాని తమ భూమిని కలిగి ఉండి సాగు చేసుకునే రైతులు కెసిసికి అర్హులు.
- కౌలు రైతులు మరియు భూమిని సాగు చేసే రైతులు కూడా అర్హులు.
- భూమిని షేర్ క్రాపింగ్ లేదా మౌఖిక లీజు ప్రాతిపదికన సాగు చేసేవారు అర్హులు.
- జాయింట్ లయబిలిటి గ్రూపులు (జెఎల్‌జి) మరియు స్వయం సహాయక బృందాలు (యస్‌హెచ్‌జి) ఈ గ్రూపు వ్యక్తిగత యజమాని, సాగుదారులు, కౌలు రైతులు, వాటాదారులు మరియు నోటి లీజుదారులు కెసిసికి అర్హులు.
- నమోదిత పడవలు లేదా షిప్పింగ్ ఓడలు కలిగి ఉన్న వ్యక్తులు చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌లు లేదా




కిసాన్ క్రెడిట్ కార్డ్

సముద్రంలో చేపలు పట్టేవారు.

- జెఎల్‌జిలు, యస్‌హెచ్‌జిలు, చేపల పెంపకందారులు మరియు లోతట్టు చేపల పెంపకం మరియు ఆక్వా కల్చర్‌లో పాల్గొన్న మహిళా గ్రూపులు అర్హులు.
- జెఎల్‌జిలు, యస్‌హెజ్‌జిలు మరియు కౌలు రైతులు, కుందేళ్ళు, మేకలు, గొర్రెలు, పక్షులు మరియు పౌల్ట్రీని స్వంతమైన లేదా లీజుకు తీసుకున్న లేదా అద్దెకు తీసుకున్న షెడ్‌లతో చిన్న జంతువుల పెంపకంలో నిమగ్నమైన వారు అర్హులు.
- జెఎల్‌జిలు, యస్‌హెచ్‌జిలు మరియు సొంతమైన లీజుకు తీసుకున్న లేదా అద్దెకు తీసుకున్న షెడ్‌లతో పాడి పరిశ్రమలో పాలు పంచుకున్న రైతులు అర్హులు. పైన పేర్కొన్న వర్గాలకు, అదనంగా భాగస్వామి

బ్యాంకులు కొన్ని అదనపు అర్హత ప్రమాణాలను విధించవచ్చు. దరఖాస్తుదారులు కనీస ఉత్పత్తి క్రెడిట్‌ని అంటే రూ. 5,000/-లుగా సేకరించగలగాలి.

- అర్హత గల దరఖాస్తుదారులు తప్పని సరిగా 18-60 సం.ల వయస్సు పరిధిలో ఉండాలి.
- దరఖాస్తుదారు 60 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నట్లయితే చట్టపరమైన వారసుడు లేదా తక్షణ బంధువు అయిన సహ ఋణగ్రహీతని కల్గి ఉండటం తప్పనిసరి.
- కెసిసి పరపతి హోల్డర్ మరణం మరియు శాస్వత వైకల్యానికి రూ. 50,000/-లు వరకు, ఇతర ప్రమాదాల కోసం రూ. 25,000/-లు వ్యక్తిగత ప్రమాద భీమా కూడా కవర్ చేసారు.
- కెసిసి పథకంలో చెల్లుబాటు వ్యవధి 5 సంవత్సరాలు మరియు దీని కాల వ్యవధి 3సం.లు వరకు పొడిగించే అవకాశం ఉండటం.

**కిసాన్ క్రెడిట్ కార్డ్ లక్ష్యం :**

- రైతులకు చౌక వడ్డీ రేటుకు సంస్థాగత ఋణాన్ని అందించడం. అవసరమైన సమయంలో పంటసాగు, కోత సమయంలో క్రెడిట్‌ను అందించడం.
- వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు (భూమి అభివృద్ధి, పంపుసెట్లు, తోటల పెంపకం, బిందు సేద్యం) పెట్టుబడి సహాయాన్ని అందించడం.
- వ్యవసాయ ఆస్తులు, అనుబంధ కార్యకలాపాల నిర్వహణకు కావలసిన ఆర్థిక సహాయం అందించడం.
- స్థూలంగా వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల నిర్వహణకు అంటే వ్యవసాయ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, కొనుగోలు మరియు వ్యవసాయ ఉత్పత్తిని వివిధ మార్కెటింగ్ దశల నిర్వహణకు కావలసిన విత్త సహాయాన్ని అందించడం ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు.

**కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం - ప్రయోజనాలు :**

- కెసిసి పథకం రైతులకు అధికారిక ఋణాన్ని అందించడం ద్వారా అధిక వడ్డీ రేట్లను వసూలు చేసే అనధికారిక వడ్డీ వ్యాపారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.
- కెసిసి పథకం గ్రామీణ ఆర్థిక కార్యకలాపాలను ఉత్తేజపరుస్తుంది.

**ఎం.అన్నారెడ్డి**
**సీనియర్ ఫ్యాకల్టీ**
**హనుమకొండ.**



సూర్య



APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

1. డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఏ రోజున మహా పరినిర్వాణ్ దివస్ జరుపుకుంటారు?
ఎ) ఏప్రిల్ 14 బి) డిసెంబర్ 6
సి) జనవరి 26 డి) నవంబర్ 26
సమాధానం:డి) డిసెంబర్ 6

2. డాక్టర్ అంబేద్కర్ ఏ సంవత్సరంలో మరణించారు?
ఎ) 1947 బి) 1952
సి) 1956 డి) 1960
సమాధానం:సి) 1956

3. వరి, మొక్కజొన్న (Maize), కొర్ర (Millet) పంటల ఉత్పత్తి క్షీణించడానికి ప్రధాన కారణం ఏమిటి?
ఎ) భారీ వర్షాలు
బి) అనావృష్టి (కరువు)
సి) ప్రభుత్వ విధానాలు
డి) అధిక ఎరువుల వాడకం
సమాధానం:బి) అనావృష్టి

4. 2024-25 లక్ష్యాల ప్రకారం, వరి పంట ఉత్పత్తి అంచనా ఎన్ని లక్షల టన్నులు?
ఎ) 475 బి) 3,590
సి) 1,225 డి) 6,510
సమాధానం:డి) 6,510

5. పశ్చిమ బెంగాల్‌లోని ఏ జిల్లాలో బాబ్రి తరహా మసీదు నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది?
ఎ) బీర్భూమ్
బి) ముర్షిదాబాద్ సి) హౌరా
డి) కోల్‌కతా
సమాధానం:బి) ముర్షిదాబాద్

6. బ్యాక్టీరియా నిరోధకతపై అధ్యయనం చేయడానికి నెల్లూరులో ఏర్పాటు చేయబడే కేంద్రానికి ఏ ట్రస్ట్ మద్దతు ఇస్తోంది?
ఎ) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
బి) డీ ఎన్ ముదిత్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్
సి) భారత వైద్య పరిశోధనా మండలి
డి) అపెక్స్ ల్యాబ్స్
సమాధానం:బి) డీ ఎన్ ముదిత్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్


7. జనగణనలో ఇళ్ల వివరాలు (House listing) సేకరించే మొదటి దశ ఏ సంవత్సరంలో నిర్వహించబడుతుంది?
ఎ) 2027 బి) 2025
సి) 2026 డి) 2028
సమాధానం:సి) 2026

8. జనగణనలో ప్రజల లెక్కింపు (Population count) ఎన్ని రోజుల పాటు జరుగుతుంది?
ఎ) 1 రోజు బి) 3 రోజులు
సి) 5 రోజులు సి) 7 రోజులు
సమాధానం:ఎ) 1 రోజు

9. భారత సైన్యానికి అందించడానికి కొనుగోలు చేస్తున్న లైట్ మెషిన్ గన్స్ (LMGలు) మొత్తం సంఖ్య ఎంత?
ఎ) 60 రకాలు బి) 1,70,000
సి) 40,000 డి) 6,510
సమాధానం:సి) 40,000

10. భారత సైన్యం శత్రువుల నుంచి పోరాడడానికి మొత్తం ఎన్ని రకాల తుపాకులను (LMG లతో సహా) సమకూర్చుకోవాలని యోచిస్తోంది?
ఎ) 40,000 బి) 60,000
సి) 1,70,000 డి) 811
సమాధానం:సి) 1,70,000

11. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో బాబ్రి తరహా మసీదుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎవరు?
ఎ) దీపక్ కుమార్
బి) రబీన్ కబీర్
సి) హుమాయూన్ కబీర్
డి) అభిజిత్ దాస్
సమాధానం:సి) హుమాయూన్ కబీర్




12. దేశంలో జరుగుతున్న జనగణన యొక్క రెండో దశలో (ప్రజల లెక్కింపు) ఎన్ని ప్రశ్నలతో సమాచారాన్ని సేకరిస్తారు?
ఎ) 30 ప్రశ్నలు బి) 150 ప్రశ్నలు
సి) 811 ప్రశ్నలు డి) 60 ప్రశ్నలు
సమాధానం:బి) 150 ప్రశ్నలు

13. డాక్టర్ అంబేద్కర్ తన జీవితాన్ని దేని కోసం అంకితం చేశారు?
ఎ) రాజకీయ నాయకత్వం
బి) భారత రాజ్యాంగ రచన
సి) అణగారిన వర్గాల ఉన్నతి, అందరికీ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం
డి) విదేశీ విద్యను అభ్యసించడం కోసం
సమాధానం:సి) అణగారిన వర్గాల ఉన్నతి, అందరికీ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం కోసం

14. 2024-25 లక్ష్యాల ప్రకారం, మొక్కజొన్న (Maize) పంట ఉత్పత్తి అంచనా ఎన్ని లక్షల టన్నులు?
ఎ) 6,510 బి) 1,063
సి) 1,225 డి) 475
సమాధానం:సి) 1,225

15. 2014 నుండి ప్రస్తుతానికి రిజిస్టర్ అయిన మొత్తం వైద్య సీట్ల సంఖ్య (డెంటల్ సీట్లు మినహా) ఎంతకు పెరిగింది?
ఎ) 31,185 నుండి 82,052 వరకు
బి) 51,148 నుండి 1,28,875 వరకు
సి) 387 నుండి 818కి వరకు
డి) 150 నుండి 811 వరకు
సమాధానం:బి) 51,148 నుండి 1,28,875 వరకు

16. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్‌లలో (టెస్టులు, వన్డేలు, టీ20లు)కనీసం వంద వికెట్లు తీసిన తొలి భారత బౌలర్ ఎవరు?
ఎ. అర్షదీప్ సింగ్ బి. జస్‌ప్రీత్ బుమ్రా
సి. భువనేశ్వర్ కుమార్ డి. మహ్మద్ షమీ
సమాధానం : బి. జస్‌ప్రీత్ బుమ్రా

17. బంగ్లాదేశ్ వీర యోధుల యాయుస్తుంగు జీవన విధానానికి గుర్తింపునిచ్చిన అంతర్జాతీయ సంస్థ ఏది?
ఎ) WHO, బి) UNICEF,
సి) UNESCO డి) UNHRC
సమాధానం: సి) UNESCO

18. సుమారు 175 ఏళ్ల తర్వాత కేరళ అడవుల్లో కనుగొనబడిన కొత్త పరాన్నజీవి మొక్క (Christisonia) ను చివరగా ఎప్పుడు కనుగొన్నట్లు రికార్డు ఉంది?
ఎ. 1971 కి ముందు, బి. 2020 కి ముందు
సి. 1849 కి ముందు, డి. 2000 కి ముందు
సమాధానం: సి. 1849 కి ముందు

19. తెలంగాణ డెవలప్‌మెంట్ విజన్ డాక్యుమెంట్ ప్రకారం, 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంత మేరకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది?
ఎ. 1 ట్రిలియన్ డాలర్,
బి. 5 ట్రిలియన్ డాలర్ సి. 3 ట్రిలియన్ డాలర్
డి. 234 బిలియన్ డాలర్
సమాధానం: సి. 3 ట్రిలియన్ డాలర్

20. 2024-25లో దేశ రక్షణ ఎగుమతులు ఎంత మొత్తం దాటవచ్చని అంచనా వేస్తున్నారు?
ఎ. రూ. 1500 కోట్లు,
బి. రూ. 3,500 కోట్లు,
సి. రూ. 6 కోట్లు డి. రూ. 23,000 కోట్లు
సమాధానం:డి. రూ. 23,000 కోట్లు

21. రక్షణ రంగంలో పరిశోధనలకు DRDO తన టర్నోవర్‌లో ఎంత శాతాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు?
ఎ. 10% బి. 6%
సి. 15% డి. 3%
సమాధానం: బి. 6%

22. 2025, డిసెంబర్ 1న విజయవంతంగా పరీక్షించిన దీర్ఘ శ్రేణి క్రూజ్ క్షిపణి పేరు ఏమిటి?
ఎ. అగ్ని బి. పృథ్వీ
సి.బ్రహ్మోస్ డి. ఆకాశ్
సమాధానం: (సి) బ్రహ్మోస్

23.. కృష్ణా బోర్డు (Krishna River Management Board - KRMB) చైర్మన్‌గా ఎస్.ఎమ్.విద్యాస్‌ను నియమిస్తూ కేంద్రం ఏ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది?
ఎ. 2025, నవంబర్ 30
బి. 2025, డిసెంబర్ 1
సి. 2025, డిసెంబర్ 5
డి. 2025, నవంబర్ 1
సమాధానం: (బి) 2025, డిసెంబర్ 1

24. కృష్ణా బోర్డు చైర్మన్‌గా అదనపు బాధ్యతలు పొందిన అనుపమ్ ప్రసాద్, ప్రధానంగా ఏ సంస్థ చైర్మన్‌గా ఉన్నారు?
ఎ. కేంద్ర జల వనరుల శాఖ
బి. కేంద్ర జల సంఘం
సి. కృష్ణా నది అభివృద్ధి సంస్థ
డి. గోదావరి బోర్డు
సమాధానం: (ఎ) కేంద్ర జల సంఘం

25. బ్రహ్మోస్ అనేది ఏ రకమైన క్షిపణి?
ఎ. బాలిస్టిక్ క్షిపణి బి. అణ్వస్త్ర క్షిపణి
సి. దీర్ఘ శ్రేణి క్రూజ్ క్షిపణి
డి. ఖండాతర క్షిపణి
సమాధానం: (సి) దీర్ఘ శ్రేణి క్రూజ్ క్షిపణి

26. ఆదిత్య ఎల్-1 ఏ అంతరిక్ష సంఘటన గురించి పరిశోధనలలో చురుకుగా పాల్గొంది?
ఎ. చంద్ర గ్రహణం బి. సూర్య గ్రహణం
సి. సూర్య తుపాను డి. గ్రహాల కదలిక
సమాధానం: (సి) సూర్య తుపాను

27. NASA యొక్క డబుల్-డీప్ స్పేస్ ప్రోబ్‌కు ఏ దేశానికి చెందిన అంతరిక్ష పరిశోధక నౌక సూర్య తుపాను అధ్యయనంలో సహాయపడింది?
ఎ. అమెరికా బి. రష్యా
సి. భారతదేశం డి. చైనా
సమాధానం: (సి) భారతదేశం

28. గ్లోబల్ AI షో 2025 ని ఏ నగరం నిర్వహిస్తోంది ?
ఎ) దుబాయ్ బి) షార్జా
సి) అబుదాబి డి) రియాద్
సమాధానం: సి) అబుదాబి.

29. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన జరుపుకుంటారు?
ఎ) డిసెంబర్ 07 బి) డిసెంబర్ 08
సి) డిసెంబర్ 09 డి) డిసెంబర్ 10
సమాధానం: డి) డిసెంబర్ 10

30. పంజాబ్ నేషనల్ బ్యాంక్ తొలి మహిళా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎవరు నియమితులయ్యారు?
ఎ) స్మృతి మంధాన
బి)) హర్మన్‌ప్రీత్ కౌర్
సి) మిథాలీ రాజ్
డి) పివి సింధు
సమాధానం: హర్మన్‌ప్రీత్ కౌర్



N.Jagadeesh.
Content Writer
V. J. Study Circle

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




## ప్రసరణ వ్యవస్థ

**1. గబ్బిలం రెక్కలపై అధ్యయనం చేసింది ఎవరు?**
ఎ. విలియం హార్వే బి. గిరోలేమా ఫ్యాబ్రిని
సి. మార్సెల్లో మాల్పీజి డి. లెన్నిక్

**2. సుశిక్షితులైన క్రీడాకారుల నాడీ స్పందన రేటును గుర్తించండి.**
ఎ. 40–50 బి. 40–60
సి. 40–100 డి. 60–100

**3. ధమని చాపం/ బృహద్ధమని పూర్వ భాగంలోని కవాటాన్ని గుర్తించండి.**
ఎ. పుపుసధమని కవాటం బి. ధమని కవాటం
సి. మహాధమని కవాటం
డి. మిట్రాల్ కవాటం

**4. పుపుస సిరలలో ప్రవహించే రక్తాన్ని గుర్తించండి.**
ఎ. ఆమ్లజని రహిత రక్తం
బి. ఆమ్లజని సంహితరక్తం సి. ఎ & బి
డి. చెడురక్తం

**5. అమీబా, హైడ్రా వంటి జీవులలో పదార్థాలన్నీ ఏ పద్ధతి ద్వారా రవాణా జరుగుతుంది?**
ఎ. వ్యాపనం బి. ద్రవాభిసరణ
సి. ఎ & బి డి. కిణ్వనం

**6. రెని లెన్నెక్ అనే శాస్త్రవేత్త ఏ సం.లో స్టెతస్కోపును కనుగొన్నాడు?**
ఎ. 1618 బి. 1816
సి. 1574 డి. 1659

**7. కరోనరి రక్తనాళాల విధిని గుర్తించండి.**
ఎ. గుండెనుండి అవయవాలకు రక్తాన్ని సరఫరా చేయడం
బి. అవయవాల నుండి గుండెకు రక్తాన్ని సరఫరా చేయడం
సి. కాళ్ళు, చేతుల నుండి రక్తాన్ని హృదయానికి తీసుకురావటం
డి. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేయడం

**8. గుండెలోని కవాటాల గురించి అధ్యయనం చేసింది ఎవరు?**
ఎ. విలియం హార్వే బి. గిరోలేమా ఫ్యాబ్రిసి
సి. మార్సెల్లో మాల్పీజీ డి. రెనిలెన్నెక్ (లెన్నక్)

**9. కుడి కర్ణికకు కుడి జఠరికకు మధ్యగల కవాటాన్ని గుర్తించండి?**
ఎ. అగ్రద్వయ కవాటం
బి. అగ్రత్రయ కవాటం
సి. పుపుసధమని కవాటం
డి. మహాధమని కవాటం

**10. కాళి సిరలలోని కవాటాలను గుర్తించిన శాస్త్రవేత్త ఎవరు?**
ఎ. విలియం సర్వే బి. గిరోలేమా ఫ్యాబ్రిసి
సి. ఎ & బి డి. మార్సెల్లో మాల్ఫీజి

**11. పుపుసధమని అనే రక్తనాళం యొక్క పూర్వభాగంలో గల కవాటాన్ని ఏమంటారు?**
ఎ. పుపుస సిరా కవాటం
బి. పుపుసధమని కవాటం
సి. మహాధమని కవాటం
డి. అగ్రద్వయ కవాటం


**12. సిరల గురించి తప్పుగా ఉన్న వాక్యాన్ని గుర్తించండి?**
ఎ. సిరలు తక్కువ దృఢత్వము కలిగిన రక్తనాళాలు
బి. ఇవి హృదయం నుండి బయలుదేరి శరీర భాగాలన్నింటికి రక్తాన్ని సరఫరా చేస్తాయి.
సి. గుండెకు పై భాగంలో కుడివైపున ఉండే పెద్ద సిరను ఊర్ధ్వబృహత్సిర అంటారు.
డి. కాళ్ళు, చేతుల నుండి రక్తాన్ని సేకరించేది అధో బృహత్సిర

**13.ధమనుల గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
ఎ. ఇవి పలుచనైన రక్తనాళాలు
బి.హృదయం నుండి బయలుదేరి శరీర భాగాలన్నింటికి రక్తాన్ని సరఫరా చేస్తాయి.
సి. అతిపెద్ద ధమనిని పుపుసధమని అంటాం.
డి. ఎ & సి

**14.రక్తం ఎల్లప్పుడు ఎడమ జఠరిక నుండి శరీర భాగాలకు ప్రవహిస్తుందని ఎవరు కనుగొన్నారు?**
ఎ. విలియం హార్వే బి. మార్సెల్లో మాల్పీజి
సి. గిరోలేమా ఫ్యాబ్రిసి డి. పై అందరూ

**15. గుండెను ఆవరించి ఎన్ని పొరలు (హృదయావరణ త్వచాలు) ఉంటాయి?**
ఎ. 2 మాత్రమే బి. 3 మాత్రమే
సి. 4 మాత్రమే డి. 1 మాత్రమే

**16. మానవ హృదయం ఎక్కడ అమరి ఉంటుంది?**
ఎ. ఉదరః కుహరంలో ఊపిరితిత్తుల మధ్యలో
బి. ఉదరః కుహరంలో మూత్రపిండాల మధ్యలో
సి. ఉరఃకుహరంలో ఊపిరితిత్తుల మధ్యలో
డి. ఉరఃకుహరంలో మూత్రపిండాల మధ్యలో




**17. ఎడమ కర్ణికకు ఎడమ జఠరికకు మధ్యగల కవాటం**
ఎ. అగ్రత్రయ కవాటం
బి. మిట్రల్ కవాటం
సి. మహాధమని కవాటం
డి. పుపుసధమని కవాటం

**18. ఊపిరితిత్తుల నుండి వచ్చే రక్తం ముందుగా ఏ గదిలోకి వెళ్తుంది?**
ఎ. కుడికర్ణిక బి. కుడి జఠరిక
సి. ఎడమ కర్ణిక డి. ఎడమ జఠరిక

**19. స్టెతస్కోపుకు పేరు పెట్టిన శాస్త్రవేత్త ఎవరు?**
ఎ. విలియం హార్వే బి. మార్సెల్లో మాల్పీజీ
సి. పై ఇద్దరూ డి. లెని లెన్నిక్

**20 గబ్బిలం రెక్కలో ఉండే అతి పలుచని పొరని ఏమంటారు?**
ఎ. ప్లాస్మా బి. రక్తకేశ నాళికలు
సి. ఎ & బి డి. పెటాజియం

**21.రాత్రంతా బస్సులో కదలకుండా కూర్చొని ప్రయాణం చేసిన తర్వాత మన పాదాలు (కాళ్ళు) వాచినట్లు తెలుస్తుంది. దీనిని ఏమంటారు?**
ఎ. మలేరియా బి. ఎలిఫెంటియాసిస్
సి. ఎడిమా డి. లెప్రసి

**22. రక్త పీడనాన్ని కొలిచే పరికరాన్ని గుర్తించండి?**
ఎ. స్టెతస్కోపు బి. థర్మామీటర్
సి. స్ఫిగ్మో మానోమీటర్
డి. గాల్వానో మీటర్

**23. అధిక రక్తపోటు ఉన్న విద్యార్థిని గుర్తించండి.**
ఎ. అప్పుడే వ్యాయామం చేసివచ్చిన విద్యార్థి బి.పి. 145/80ఎమ్.ఎమ్. ఆఫ్ హెచ్‌జి
బి. పరిగెత్తుకుంటూ వచ్చిన విద్యార్థి బి.పి. 139/80ఎమ్.ఎమ్. ఆఫ్ హెచ్‌జి
సి. చదువుకుంటున్న విద్యార్థి బి.పి. 120/80 ఎమ్.ఎమ్. ఆఫ్ హెచ్‌జి
డి. రాసుకుంటున్న విద్యార్థి బి.పి. 143/80 ఎమ్.ఎమ్. ఆఫ్ హెచ్‌జి

**24. సరైన వాటిని గుర్తించండి.**
1. సిరలలో రక్తం గుండె వైపుకు ప్రవహిస్తుంది.
2. ధమనులలో రక్తం గుండె నుండి శరీర భాగాలకు ప్రవహిస్తుంది.

ఎ. 1 మాత్రమే బి. 2 మాత్రమే
సి. 1 & 2 మాత్రమే డి. 1 & 2 సరికావు

**25. మానవుని గుండె పిండాభివృద్ధి దశలో ఎన్నవ రోజు నుండి స్పందించడం ప్రారంభిస్తుంది?**
ఎ. 15వ రోజు నుండి బి. 20వ రోజునుండి
సి. 21వ రోజు నుండి డి. 41వ రోజు నుండి

**26. వివృత రక్తప్రసరణ వ్యవస్థ ఈ క్రింది జీవులలో ఉంటుంది.**
ఎ. ఆర్థ్రోపొడా బి. మొలస్కా జీవులు
సి. కిందిస్థాయి కార్డేటా డి. పైవన్నీ

**27. మొక్కలు మృత్తిక నీటిని ఈ క్రింది పద్ధతి ద్వారా గ్రహిస్తాయి.**
ఎ. వ్యాపనం బి. ద్రవాభిసరణం
సి. భాష్పోత్సేకం డి. భాష్పీభవనం

**28. కర్ణికల సంకోచానికి పట్టే సమయం**
ఎ.11–0.14 నిమిషాలు
బి.11–0.14 సెకన్లు
సి..27–0.35 సెకన్లు
డి. 0.4 సెకన్లు

**29. మొట్టమొదటిసారిగా ప్రసరణ మాధ్యమంగా రక్తాన్ని ఉపయోగించుకున్న జీవులను గుర్తించండి?**
ఎ. బొద్దింకలు బి. నత్తలు
సి. హైడ్రా డి. వానపాములు

**30. ఈ క్రింది వాటిలో ఒకదానిని శాఖలుగా విస్తరించిన చెట్టుతో పోలుస్తారు.**
ఎ. సిరలను బి. ధమనులను
సి. ఎ & బి డి. రక్తకేశనాళికలను

**31. విలియం హార్వే గురించి సరికాని దాన్ని గుర్తించండి.**
ఎ. గుండెలోని కవాటాలను గురించి అధ్యయనం చేసాడు
బి. రక్త ప్రవాహాన్ని గురించి అధ్యయనం చేసాడు.
సి. ఈయన బ్రిటీష్ వైద్యుడు
డి. కాలి సిరలను గురించి అధ్యయనం చేసాడు.

**32. మానవునిలో హార్దిక వలయానికి పట్టే సరైన సమయం**
ఎ. 4 సెకన్లు బి. 8 నిమిషాలు
సి. 0.8 సెకన్లు డి. 0.5 నిమిషాలు

**33. రక్తం గడ్డకట్టడానికి సాధారణంగా మనలో ఎంత సమయం పడుతుంది?**
ఎ. 2–3 నిమిషాలు బి. 3–5నిమిషాలు
సి. 3–6 నిమిషాలు డి.6–10 నిమిషాలు

**34. హార్దిక వలయంలో 0.4 సెకన్లు దేనికి పట్టే సమయం**
ఎ. జఠరికల సంకోచానికి
బి. కర్ణికల సంకోచానికి
సి. కర్ణికలు, జఠరికలు రెండూ ఒకేసారి సంకోచానికి
డి. కర్ణికలు, జఠరికలు రెండూ ఒకేసారి సడలటానికి

**35. ఒక పెద్ద ఓక్ వృక్షం ఎంత నీటిని భాష్పోత్సేకము ద్వారా బయటకు పంపుతుంది?**
ఎ. 900 లీటర్లు వారానికి
బి. 900 లీటర్లు ప్రతిరోజు
సి. 900 మి.లీ. ప్రతిరోజు
డి. 15 లీటర్లు వారానికి

**36. క్రింది వాటిలో దేని శబ్దం పెద్దదిగా వినిపిస్తుంది?**
ఎ. లబ్ బి. డబ్
సి. ఎ & బి డి. పైవన్నీ సరికాదు

**37.మనకు గాయమై రక్తం కారుతున్నపుడు థ్రాంబోకైనేజ్ అనే ఎంజైమ్‌ను స్రవించే రక్తకణాలను ఎన్నుకోండి.**
ఎ. రక్త ఫలికలు బి. ఎర్రరక్తకణాలు
సి. తెల్లరక్తకణాలు డి. పైవన్నీ

**38. రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడం ఈ వ్యాధిలో గమనించవచ్చు.**
ఎ. మలేరియా బి. హీమోఫిలియ
సి. తలసేమియా డి. క్షయ

**39. తలసేమియాకు సంబంధించి సరైన వాటిని గుర్తించండి.**
**1. తీవ్రమైన వంశపారంపర్య వ్యాధి**
**2. రక్తసంబంధ వ్యాధి**
**3. అంటువ్యాధి**
ఎ. 1 మాత్రమే బి. 1,2 మాత్రమే
సి. 2 మాత్రమే డి. పైవన్నీ సరైనవే

**40. ఏ విటమిన్ లోపం వల్ల రక్తం గడ్డకట్టదు?**
ఎ. విటమిన్ 'కె' బి. విటమిన్ 'ఇ'
సి. విటమిన్ 'డి' డి. విటమిన్ 'ఎ'

**జవాబులు :**
1)సి, 2)బి, 3)సి, 4)బి, 5)సి, 6)బి, 7)డి, 8)ఎ, 9)బి, 10)బి, 11)బి, 12)బి, 13)డి, 14)సి, 15)ఎ, 16)సి, 17)బి, 18)సి, 19)డి, 20)డి, 21)సి, 22)సి, 23)డి, 24)సి, 25)సి, 26)డి, 27)బి, 28)బి, 29)డి, 30)బి, 31)డి, 32)సి, 33)సి, 34)డి, 35)బి, 36)ఎ, 37)ఎ, 38)సి, 39)బి, 40)ఎ

చకినారపు
సతీష్ కుమార్,
సీనియర్ ఫ్యాకల్టీ



APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారతదేశ నూతన కార్మిక చట్టాలు

**భారతదేశం 2025 నవంబర్ 21న ఒక చారిత్రాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కొనసాగుతున్న సంక్లిష్టమైన కార్మిక చట్టాలను సరళీకృతం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త లేబర్ కోడ్‌లను (Labour Codes) అమల్లోకి తెచ్చింది. 29 పాత కార్మిక చట్టాలను అనుసంధానం చేస్తూ వాటి స్థానంలో ఈ నాలుగు కోడ్‌లను తీసుకు రావడం ద్వారా కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం మరియు పరిశ్రమలకు వ్యాపార సౌలభ్యాన్ని (Ease of Doing Business) పెంచడం ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశం.**

ఈ నాలుగు కోడ్‌లు:

1. వేతనాల కోడ్, 2019 (The Code on Wages, 2019)
2. సామాజిక భద్రతా కోడ్, 2020 (The Code on Social Security, 2020)
3. పారిశ్రామిక సంబంధాల కోడ్, 2020 (The Industrial Relations Code, 2020)
4. వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్, 2020 (The OSHWC Code, 2020)

ఈ చట్టాల ప్రాముఖ్యతను, కార్మికుల జీవితాలపై వీటి ప్రభావాన్ని క్షుణ్ణంగా విశ్లేషిద్దాం.

**నూతన కార్మిక చట్టాల ఆవశ్యకత మరియు ప్రాముఖ్యత**

గత కొన్ని దశాబ్దాలుగా భారతదేశంలో కార్మిక చట్టాలు అత్యంత సంక్లిష్టంగా ఉండేవి. వివిధ రకాల నిర్వచనాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు మరియు అధికారుల తనిఖీలతో (Inspector Raj) నిండిన పాత వ్యవస్థ, అటు కార్మికులకు పూర్తి న్యాయం చేయలేక, ఇటు పరిశ్రమల స్థాపనకు ఆటంకంగా ఉండేది.

**కొత్త చట్టాల ప్రధాన లక్ష్యాలు:**

- **సరళీకరణ:** 29 చట్టాలను 4 కోడ్‌లుగా కుదించడం ద్వారా న్యాయపరమైన చిక్కులను తగ్గించడం.
- **సార్వత్రిక కవరేజ్:** అసంఘటిత రంగ కార్మికులు, గిగ్ వర్కర్లు మరియు ప్లాట్‌ఫారమ్ వర్కర్లను (ఉదా: ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవర్లు) మొదటిసారిగా చట్టం పరిధిలోకి తీసుకురావడం.
- **డిజిటలైజేషన్:** రిజిస్ట్రేషన్లు, రిటర్న్లు దాఖలు చేయడం వంటి ప్రక్రియలను ఆన్‌లైన్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచడం.
- **సమానత్వం:** లింగ వివక్షను తొలగించి, మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం.

**వేతనాల కోడ్, 2019**

A. దేశంలోని సంఘటిత మరియు అసంఘటిత రంగాలన్నింటిలో పనిచేసే ప్రతి ఉద్యోగికి కనిష్ఠ వేతనం హక్కుగా వర్తించేలా కోడ్ ఏర్పాటు చేసింది. ఇది ముందుగా కొద్దికాలం పాటు కేవలం షెడ్యూల్ ఉద్యోగాలకు మాత్రమే వర్తించడంతో, పెద్ద సంఖ్యలో కార్మికులు ఈ రక్షణ పొందలేకపోయారు.

B. కేంద్ర ప్రభుత్వం జీవన ప్రమాణాలను ఆధారంగా తీసుకుని దేశవ్యాప్తంగా వర్తించే ఒక ఫ్లోర్ వేజ్‌ను నిర్ణయించే విధానం ప్రవేశపెట్టబడింది. రాష్ట్రాలు తమ రాష్ట్రంలో నిర్ణయించే కనిష్ఠ వేతనాలను ఈ స్థాయికి దిగువగా నిర్ణయించడానికి అనుమతి లేదు. అయితే ప్రాంతాల జీవన వ్యయాన్ని బట్టి కొంత స్థానిక మార్పులను చేయడానికి అవకాశం ఉంటుంది.

C. కనిష్ఠ వేతనాలను నిర్ణయించేటప్పుడు కార్మికుల నైపుణ్య స్థాయిలుఅనుభవం లేని కార్మికులు, మధ్యస్థ నైపుణ్యం ఉన్నవారు, ప్రావీణ్యం కలిగినవారు, అత్యున్నత నైపుణ్యం కలిగినవారు అన్నీ పరిగణలోకి తీసుకుంటారు.

అదేవిధంగా రాష్ట్రంలోని భౌగోళిక పరిస్థితులు, పని ప్రదేశం యొక్క వాతావరణం, ఉష్ణోగ్రత, ఆర్ద్రత, ప్రమాదకర వాతావరణాలలో పని చేయాల్సిన పరిస్థితులు కూడా గమనించబడతాయి.

D. ఉద్యోగ నియామకం, వేతనాలు మరియు ఉద్యోగ నిబంధనల్లో పురుషులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై లింగ ఆధారంగా ఏ విధమైన వివక్ష కూడా అనుమతించబడదు. సమాన పనిని చేస్తే అందరికీ సమాన వేతనం ఇవ్వడం చట్టం ద్వారా తప్పనిసరి చేయబడింది.

E. వేతనాలను సమయానికి చెల్లించడం, అనధికారిక కోతలు పెట్టకూడదన్న నియమాలు ఇప్పుడు అన్ని ఉద్యోగులకు వర్తిస్తాయి. ముందుగా ఈ నియమాలు నెలకు 24,000 వరకు వేతనం పొందే ఉద్యోగులకు మాత్రమే వర్తించేవి, కానీ ఇప్పుడు వేతనం ఎంత ఉన్నా ప్రతి ఉద్యోగి దీనికి పరిరక్షణ పొందుతాడు.

F. సాధారణ పనిగంటలకు మించి పనిచేసినపుడు, ఉద్యోగదారు తప్పనిసరిగా సాధారణ వేతనం కంటే కనీసం రెట్టింపు మొత్తాన్ని అదనపు పని (ఓవర్‌టైమ్) వేతనంగా చెల్లించాలి. అదనపు పని చేసిన ప్రతిసారి అనుసరించబడాలి.

G. సంస్థ, కంపెనీ లేదా ఏ సంఘం అయినా తమ వద్ద పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు చెల్లించాల్సిన పూర్తి బాధ్యత కలిగి ఉంటుంది. వేతనాలు చెల్లించకపోతే సంబంధిత యజమాని లేదా సంస్థ చట్టపరంగా బాధ్యత వహించాలి మరియు ఉద్యోగికి చెల్లించాల్సిన మొత్తాన్ని చట్ట ప్రకారం చెల్లించాల్సిందే.

H. సాంప్రదాయ ఇన్‌స్పెక్టర్ పాత్రకు బదులుగా "ఇన్‌స్పెక్టర్-కమ్-ఫెసిలిటేటర్" వ్యవస్థను ప్రవేశ పెట్టారు. ఈ కొత్త వ్యవస్థలో తనిఖీలతో పాటు ఉద్యోగదారులకు మార్గదర్శనం, అవగాహన కల్పించడం, సలహాలు ఇవ్వడం కూడా ముఖ్య భాగాలు. దీని ఉద్దేశ్యం చట్టాల అనుసరణను సులభతరం చేసి పారదర్శకతను పెంచడం.

I. మొదటిసారి జరిగే, జైలు శిక్షకు గురికాని తప్పులను జరిమానా చెల్లింపుతో సర్దుబాటు చేసుకునే అవకాశం ఇవ్వబడింది. అయితే ఐదు సంవత్సరాల వ్యవధిలో అదే తప్పు మళ్లీ జరిగితే ఆ సందర్భంలో సర్దుబాటు అవకాశం ఇవ్వబడదు.

J. కొన్ని మొదటిసారి జరిగే తప్పులపై జైలు శిక్షను తొలగించి, దానికి బదులుగా ఆర్థిక జరిమానాలను విధించే విధానం అమల్లోకి వచ్చింది. దీని ఉద్దేశ్యం చట్టాన్ని కఠిన శిక్షల దిశగా కాకుండా, అనుసరణను ప్రోత్సహించే దిశగా మార్చడం.



**సామాజిక భద్రతా కోడ్, 2020**

A. ESIC దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది పూర్వం ఉన్న "నోటిఫైడ్ ఏరియాస్" అర్హత రద్దు అయింది. 10 మందికి తగ్గ ఉద్యోగులున్న సంస్థలు యజమాని-ఉద్యోగుల పరస్పర అంగీకారంతో స్వచ్ఛందంగా చేరవచ్చు. ప్రమాదకర పనులు చేసే వృత్తులు మరియు తోటల కార్మికులకు ఇది తప్పనిసరి అవుతుంది.

B. EPF విచారణలు ప్రారంభించడానికి గరిష్ఠంగా 5 సంవత్సరాల గడువు నిర్ణయించబడింది. ప్రారంభించిన విచారణలను 2 సంవత్సరాల్లో పూర్తి చేయాలి (ఒక సంవత్సరానికి పొడిగింపు అవకాశంఉంది). స్వయం చాలకంగా కేసులు తిరిగి తెరవడం పూర్తిగా రద్దు చేయబడింది.

C. EPFO ఆదేశాలపై అప్పీల్ చేసే యజమానులు ఇప్పుడు కేవలం 25% మొత్తాన్ని మాత్రమే డిపాజిట్ చేయాలి. ఇది ముందు 40%-70% ఉండేది. దీంతో ఆర్థికభారం తగ్గుతుంది మరియు న్యాయపరమైన ఉపశమనానికి సులభతరం అవుతుంది.

D. భవన నిర్మాణ మరియు ఇతర కట్టడ నిర్మాణ పనులపై విధించే సెస్‌ను యజమానులు ఇప్పుడు స్వయంగా అంచనా వేసి చెల్లించవచ్చు, ఇది ముందుగా ప్రభుత్వ అధికారి అంచనా వేసే ప్రక్రియను భర్తీ చేస్తుంది, ఆలస్యాలు, సంబంధిత జోక్యాలు తగ్గతాయి.

E. "అగ్రిగేటర్," "గిగ్ వర్కర్," "ప్లాట్‌ఫార్మ్ వర్కర్" వంటి కొత్త నిర్వచనలు చేర్చబడ్డాయి, తద్వారా వారికి సామాజిక భద్రత అందించడానికి మార్గం సుగమమైంది. అగ్రిగేటర్లు వార్షిక టర్నోవర్‌లో 1%-2 %నిధిగా చెల్లించాలి. ఇది వారికి చెల్లించిన మొత్తం 5% కంటే ఎక్కువ కాకూడదు.

F. అసంఘటిత, గిగ్, ప్లాట్‌ఫార్మ్ కార్మికుల కోసం జీవన, వికలాంగుల, ఆరోగ్యం, వృద్ధాప్య లాభాలను అందించే ప్రత్యేక సామాజిక భద్రత నిధి ఏర్పాటు చేయబడుతుంది. కాంపౌండింగ్ ద్వారా వసూలు చేసే మొత్తం కూడా ఈ నిధిలో జమ అవుతుంది.

G. ఆధారితుల నిర్వచనం విస్తరించబడింది. ఉద్యోగుల మాతృ పుట్టింటివారు కూడా కవరేజ్లోకి వస్తారు. మహిళా ఉద్యోగుల విషయంలో అత్త-మామగార్లు ఆధారితులుగా గుర్తించబడతారు.

H. "వేతనం" అన్న పదానికి ఏకరీతి నిర్వచనం అమలులోకి వచ్చిందిబీ దీనిలో ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్, రిటైనింగ్ అలవెన్స్ మాత్రమే లెక్కలోకి వస్తాయి. మొత్తం పారితోషికం 50% కంటే ఎక్కువగా ఇతర అలవెన్సులు ఉంటే, అదనపు భాగాన్ని మళ్లీ వేతనంగా పరిగణిస్తారు. దీంతో గ్రాచ్యుయిటీ, పెన్షన్ మరియు ఇతర లెక్కల్లో ఏకరీతిగా గణన జరుగుతుంది.

I. ఇంటి నుండి ఉద్యోగ స్థలానికి రాకపోక సమయంలో జరిగే ప్రమాదాలను కూడా ఉద్యోగ సంబంధిత ప్రమాదాలుగా పరిగణించి పరిహారం అందించబడుతుంది.

J. ఫిక్స్‌డ్-టర్మ్ ఉద్యోగులు ఒక సంవత్సరం నిరంతర సేవ పూర్తిచేస్తేనే గ్రాచ్యుయిటీకి అర్హులు. ఇది ఇంతకు ముందు 5 ఏళ్లు ఉండేది.

K. "ఇన్స్పెక్టర్-కమ్-ఫెసిలిటేటర్" వ్యవస్థ ప్రవేశ పెట్టబడింది. వెబ్-ఆధారిత రాండమైజ్డ్ తనిఖీలతో పారదర్శకత పెరుగుతుంది. అధికారులు మార్గదర్శకత్వం మరియు సహకార పాత్రనూ పోషిస్తారు.

L. కొన్ని తప్పుల విషయంలో జైలుశిక్ష స్థానంలో నేరుగా డబ్బు జరిమానాలు విధించబడతాయి. ఏదైనా చర్య తీసుకునే ముందు తప్పనిసరిగా 30 రోజుల నోటీసు ఇవ్వాలి.

M. మొదటిసారి జరిమానా విధించే కేసులు కాంపౌండింగ్‌కు అర్హంబీ జరిమానా మాత్రమే ఉన్న కేసుల్లో గరిష్ఠ జరిమానాలో 50% చెల్లిస్తే సరిపోతుంది. జైలు లేదా జరిమానా రెండూ ఉన్న కేసుల్లో 75% చెల్లిస్తే కాంపౌండ్ అవుతుంది.

N. అన్ని రికార్డులు, రిజిస్టర్లు, రిటర్నులు ఎలక్ట్రానిక్ విధంగా నిర్వహించడం తప్పనిసరిబీ దీతో ఖర్చు తగ్గుతుంది మరియు ప్రక్రియ వేగవంతమవుతుంది.

O. యజమానులు ఉద్యోగాలను భర్తీ చేసేముందు నిర్ణీత కేరియర్ సెంటర్లకు ఖాళీలను తప్పనిసరిగా నివేదించాలి, తద్వారా ఉద్యోగ అవకాశాల్లో పారదర్శకత పెరుగుతుంది.

**పారిశ్రామిక సంబంధాల కోడ్, 2020**

A. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయ్‌మెంట్ ద్వారా నిర్దిష్ట కాలపరిమితి ఉన్న ప్రత్యక్ష ఒప్పందాలు చేయవచ్చు. వేతనం- లాభాల్లో శాశ్వత ఉద్యోగులతో సమానత్వం ఉంటుంది. ఒక సంవత్సరం సేవతో గ్రాచ్యుయిటీ అర్హత. ఇది అనవసర కాంట్రాక్ట్ ఉద్యోగాలను తగ్గిస్తుంది మరియు యజమానులకు ఖర్చు తగ్గిస్తుంది.

B. తొలగించబడిన ఉద్యోగులను పునర్విద్యాభ్యాసం చేసేందుకు రీ-స్కిల్లింగ్ నిధి ఏర్పాటు. ప్రతి తొలగించిన ఉద్యోగికి 15 రోజుల వేతనానికి సమాన మొత్తాన్ని సంస్థ అందించాలి. ఇది రిట్రెంచ్‌మెంట్ పరిహారానికి అదనం. మొత్తం 45 రోజుల్లో ఉద్యోగి ఖాతాకు జమ అవుతుంది.

C. ట్రేడ్ యూనియన్ గుర్తింపు కోసం 51% సభ్యత్వం ఉన్న యూనియన్‌ను "నెగోషియేటింగ్ యూనియన్"గా గుర్తిస్తారు. ఇది సాధ్యం కాకపోతే కనీసం 20% సభ్యత్వం ఉన్న యూనియన్లతో "నెగోషియేటింగ్ కౌన్సిల్" ఏర్పాటు చేస్తారు. దీతో కలెక్టివ్ బార్గెనింగ్ బలపడుతుంది.

D. కార్మికుల నిర్వచనం విస్తరించబడింది. సేల్స్ ప్రమోషన్ సిబ్బంది, జర్నలిస్టులు, మరియు 18,000 వరకు వేతనం పొందే సూపర్వైజర్లు కూడా కవరేజ్లోకి వస్తారు.

E. "ఇండస్ట్రీ" నిర్వచనం విస్తరించబడింది - లాభం ఉన్నా లేకపోయినా, మూలధనం ఉన్నా లేకపోయినా, యజమాని-ఉద్యోగి సంబంధం ఉన్న అన్ని వ్యవస్థీకృత కార్యకలాపాలు ఇందులో చేరుతాయి. దీంతో మరింత మంది కార్మికులకు రక్షణ లభిస్తుంది.

(మిగతా 7వ పేజీలో.. )

P. Prasant
Hyderabad



డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. భారతదేశ సుప్రీంకోర్టు ఇటీవల ఏ రాష్ట్రంలో టైగర్ రిజర్వు ఏర్పాటుకు కమిటి సిఫార్సు చేసింది?**
1. తెలంగాణ 2. కేరళ
3. తమిళనాడు 4. గోవా

**2. ప్రపంచంలో అత్యధికంగా జనసాంద్రత కలిగిన నగరాలను వరుసక్రమంలో (అవరోహణ) అమర్చండి?**
1. టోక్యో, ఢాకా, జకార్తా
2. జకార్తా, ఢాకా, టోక్యో
3. ఢాకా, జకార్తా, టోక్యో
4. జకార్తా, టోక్యో, ఢాకా

**3. శ్రీలంకలో దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకకు భారతదేశం అందించిన మానవతా సహాయం పేరు ఏమిటి?**
1. ఆపరేషన్ బ్రహ్మ 2. ఆపరేషన్ మైత్రి
3. ఆపరేషన్ సాగర్ బంధు
4. ఆపరేషన్ బ్రహ్మసాగర్

**4. సెన్యర్ అనే తుఫాను ప్రభావం ఏ దేశంలో సంభవించింది?**
1. మలేషియా 2. శ్రీలంక
3. యెమెన్ 4. యుఎఇ

**5. దేశంలోనే తొలి వాటర్-పాజిటివ్ ఎయిర్‌పోర్టుగా ఏ ఏయిర్‌పోర్టు వార్తల్లోకి వచ్చింది?**
1. ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
2. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
3. కెంపెగౌడ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు
4. యు.డి. సావర్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు

**6. ప్రపంచ పాల ఉత్పత్తిలో 2025 నవంబరు 26 గణాంకాల ప్రకారం భారతదేశం ఎన్నవ స్థానంలో ఉన్నది?**
1. 1 2. 2 3. 3 4. 4

**7. 2025 నవంబరు 26 గణాంకాల ప్రకారం ప్రపంచ కోడిగుడ్ల ఉత్పత్తిలో భారతదేశం ఎన్నవ స్థానంలో ఉన్నది?**
1. 1 2. 2 3. 3 4. 4

**8. ఇటీవల కాలంలో సూపర్‌మూన్ ఏ రోజు ఏర్పడింది?**
1. డిసెంబరు 3 2. డిసెంబరు 4
3. డిసెంబరు 5 4. డిసెంబరు 6

**9. భారతదేశపు మొట్టమొదటి పగడపు దిబ్బల పరిశోధన కేంద్రం ఎక్కడ ఏర్పాటు చేసారు?**
1. లక్షదీవులు 2. మాల్దీవులు
3. అండమాన్ నికోబార్ దీవులు 4. శ్రీలంక

**10. ప్రపంచ చిత్రాల దినోత్సవం ఇటీవల ఏ రోజున జరుపుకున్నారు?**
1. డిసెంబరు 4 2. డిసెంబరు 7
3. డిసెంబరు -5 4. డిసెంబరు 6

**11. క్రింది వానిలో భారతదేశంలో అత్యధిక టైగర్ సాంద్రత కలిగిన టైగర్ రిజర్వులను అవరోహణ క్రమంలో అమర్చండి?**
1. కాజిరంగా, బంధీపూర్, కార్బెట్
2. బందీపూర్, టైగర్ రిజర్వు, కార్జెట్ టైగర్ రిజర్వు, కాజిరంగ టైగర్ రిజర్వు
3. కార్బెట్, బంధీపూర్, కాజిరంగ
4. బందీపూర్, కాజిరంగా, కార్బెట్

**12. 71వ జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు 2025 సంవత్సరానికి గాను ఎపుడు నిర్వహించారు?**
1. అక్టోబరు 2 నుండి అక్టోబరు 8 వరకు
2. అక్టోబరు 1 నుండి అక్టోబరు 10 వరకు
3. అక్టోబరు 10 నుండి అక్టోబరు 20 వరకు
4. అక్టోబరు 1 నుండి అక్టోబరు 30 వరకు

**13. ప్రపంచ సింహాల దినోత్సవం ఏ రోజు జరుపుకుంటారు?**
1. ఆగష్టు 1 2. ఆగష్టు 5
3. ఆగష్టు 10 4. ఆగష్టు 20

**14. భారతదేశం యొక్క కోల్డ్ టెజర్ట్ బయోస్పియర్ రిజర్వ్ యునెస్కో ప్రపంచ బయోస్పియర్ రిజర్వ్ నెట్‌వర్క్‌లో చేర్చబడింది. ఇది ఏ రాష్ట్రంలో ఉంది?**
1. ఉత్తరాఖండ్ 2. అరుణాచల్‌ప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. హిమాచల్‌ప్రదేశ్

**5. భారతదేశంలో 94వ రామ్‌సార్ వెట్లాండ్ గోగాబీల్ లేక్ ఏ రాష్ట్రంలో ఉంది?**
1. బీహార్ 2. ఉత్తరప్రదేశ్
3. మధ్యప్రదేశ్ 4. పశ్చిమబెంగాల్

**16. అంతర్రాష్ట్ర పులుల తరలింపు కార్యక్రమంలో భాగంగా 2025 సంవత్సరంలో రాజస్థాన్‌లో ఏ టైగర్ రిజర్వ్‌కు పులులు తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి?**
1. పెంచ్ టైగర్ రిజర్వ్
2. రామ్‌ఘర్ విష్ధారి టైగర్ రిజర్వ్
3. కన్హా టైగర్ రిజర్వ్
4. సాత్కోసియా టైగర్ రిజర్వ్

**17. నెహ్రూ ఔటర్ రింగ్‌రోడ్డుకి (ఎన్ఓఆర్ఆర్) రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) తో కలిపే గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు ఎవరి పేరును పెట్టాలని ప్రతిపాదించారు?**
1. పి.వి. నరసింహారావు 2. మన్మోహన్ సింగ్
3. రతన్‌టాటా 4. అందెశ్రీ

**జవాబులు**

1)4, 2)2, 3)3, 4)1, 5)1, 6)1, 7)2, 8)3, 9)3, 10)1 11)2, 12)1, 13)3, 14)4, 15)1, 16)2, 17)3



**పాదం సుధాకర్**
ఫ్యాకల్టీ:9849972622

# భారతదేశ నూతన కార్మిక చట్టాలు

(6వ పేజీ తరువాయి... )

F. లే-ఆఫ్, రిట్రెంచ్‌మెంట్, క్లోజర్ అనుమతి పరిమితి 100 ఉద్యోగుల నుండి 300 ఉద్యోగులకు పెంచబడింది. రాష్ట్రాలు దీనిని ఇంకా పెంచుకోవచ్చు. దీతో కంప్లైయెన్స్ సులభమవుతుంది మరియు ఫార్మలైజేషన్ పెరుగుతుంది.

G. ఫిర్యాదు కమిటీలలో మహిళలకు తగినంత నిష్పత్తిలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా లింగసమన్వయ పరిరక్షణకు అవకాశమిస్తుంది.

H. స్టాండింగ్ ఆర్డర్స్ వర్తించే ఉద్యోగుల సంఖ్య 100 నుండి 300కి పెంచబడింది. దీంతో కంప్లైయెన్స్ భారం తగ్గుతుంది.

I. సేవా రంగాల్లో వర్క్-ఫ్రం-హోమ్‌ను పరస్పర అంగీకారంతో అనుమతించారు, దీంతో సౌలభ్యం పెరుగుతుంది.

J. పారిశ్రామిక వివాదాలు వేగంగా పరిష్కరించడానికి న్యాయ సభ్యుడు, పరిపాలనా సభ్యుడు కలిపిన ద్విసభ్య ట్రైబ్యునల్స్ ఏర్పాటు.

K. 90 రోజుల్లో సంప్రతింపులు ఫలితం ఇవ్వకపోతే, పక్షాలు నేరుగా ట్రైబ్యునల్‌ను సంప్రదించవచ్చు.

L. సమ్మెలు మరియు లాక్‌ఔట్లకు 14 రోజుల ముందస్తు నోటీసు తప్పనిసరి, దీతో సంభాషణకు అవకాశము, అంతరాయాలు తగ్గుతాయి.

M. "స్ట్రైక్" నిర్వచనంలో మాస్ క్యాజువల్ లీవ్ కూడా చేర్చబడింది. అకస్మాత్తుగా జరిగే స్ట్రైకులను నివారించేందుకు ఇది ఉపయోగ పడుతుంది.

N. చిన్న తప్పుల విషయంలో జైలు శిక్ష స్థానంలో జరిమానాలతో కాంపౌండింగ్ సౌకర్యం. దీంతో కంప్లైయెన్స్ పెరుగుతుంది.

O. రికార్డులు, రిజిస్ట్రేషన్లు, కమ్యూనికేషన్ డిజిటల్ విధానంలో నిర్వహించడం ద్వారా పారదర్శకత మరియు సామర్థ్యం పెరుగుతుంది.

**వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్, 2020**

A. సంస్థల్లో 10 మంది ఉద్యోగులు ఉన్నప్పుడే ఒకే ఓన్లైన్ రిజిస్ట్రేషన్ సరిపోతుందిబీ ఇంతకు ముందు ఉన్న ఆరు వేర్వేరు రిజిస్ట్రేషన్లను భర్తీ చేస్తుంది. దీతో కేంద్రీకృత డేటాబేస్ ఏర్పడి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మెరుగవుతుంది.

B. ప్రమాదకర లేదా ప్రాణాపాయకర పనులు చేసే చోట ఒక్క ఉద్యోగి ఉన్నా ప్రభుత్వానికి ఈ కోడ్ నిబంధనలు వర్తింపజేయగల అధికారం ఉంది.

C. ఒకే లైసెన్స్, ఒకే రిజిస్ట్రేషన్, ఒకే రిటర్న్ విధానంతో కంప్లైయెన్స్ సులభమవుతుంది.

D. అంతర్రాష్ట్ర వలస కార్మికుల నిర్వచనం విస్తరించబడింది. నేరుగా ఉద్యోగం పొందిన వారు, కాంట్రాక్టర్ల ద్వారా వచ్చిన వారు, స్వయంగా వలస వచ్చిన వారందరూ కవరేజ్‌లోకి వస్తారు. సంస్థలు (ISMW-Inter state migrant workers) సంఖ్య ప్రకటించాలి. వారికోసం ప్రతి 12 నెలలకు ఒక సారి స్వగ్రామ ప్రయాణ భత్యం, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పోర్టబిలిటీ, సామాజిక భద్రత ప్రయోజనాల అందుబాటు, టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ వంటి లాభాలు కల్పించబడతాయి.

E. ఉద్యోగులకు ఉచిత వార్షిక ఆరోగ్య పరీక్షలు అందించాలి.

F. అపాయింట్‌మెంట్ లెటర్లు తప్పనిసరి, ఉద్యోగ వివరాలు, వేతనం, సామాజిక భద్రత వివరాలు స్పష్టంగా ఇవ్వాలి.

G. మహిళలు అన్ని రకాల సంస్థల్లో, రాత్రి పూట కూడా (సమ్మతి మరియు భద్రతా చర్యలతో) పని చేయవచ్చు, ఇది సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది.

H. వర్కింగ్ జర్నలిస్టులు, సినీ వర్కర్ల నిర్వచనం ఎలక్ట్రానిక్ మీడియా మరియు అన్ని ఆడియో -విజువల్ ఉత్పత్తి ఉద్యోగులను కూడా కవర్ చేస్తుంది.

I. అసంఘటిత మరియు వలస కార్మికుల కోసం జాతీయ డేటాబేస్ ఏర్పాటు, వారి నైపుణ్యాల మాపింగ్, ఉద్యోగ అవకాశాలు, సామాజిక భద్రత లభ్యత సులభం అవుతుంది.

J. గాయాలు లేదా మరణాలలో, నిందితులపై విధించిన జరిమానాలో కనీసం 50% మొత్తం బాధితులకు లేదా వారి వారసులకు పరిహారంగా ఇవ్వాలి.

K. కాంట్రాక్టు కార్మికుల వర్తింపు పరిమితి 20 నుండి 50కు పెంచబడింది. కాంట్రాక్టర్లకు ఆల్-ఇండియా లైసెన్స్ 5 సంవత్సరాలు చెల్లుతుంది. లైసెన్స్ గడువు ముగిసిన తర్వాత స్వయంచాలక (డియమ్డ్) లైసెన్స్ వర్తిస్తుంది. కాంట్రాక్ట్ లేబర్ బోర్డ్ తొలగించబడింది, కోర్/నాన్-కోర్ అంశాలపై సలహా ఇవ్వడానికి నియమిత అధికారం ఉంటుంది.

L. 500 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో యజమాని-ఉద్యోగుల ప్రాతినిధ్యంతో భద్రతా కమిటీలు ఏర్పాటు చేయాలి.

M. జాతీయ స్థాయిలో ఒకే Occupational Safety & Health Advisory Board ఏర్పాటు, పూర్వం ఉన్న ఆరు బోర్డులను భర్తీ చేస్తుంది.

N. చిన్న తప్పుల సందర్భంలో జరిమానా చెల్లించి 50% లేదా 75%తో కాంపౌండ్ చేసుకోవచ్చు. జైలు శిక్షలు తొలగించి పౌర జరిమానాలకు మార్పు చేశారు.

O. ఫ్యాక్టరీ వర్తింపు పరిమితి పెంపు పవర్ ఉన్న వాటిలో 10 నుండి 20 ఉద్యోగులకు, పవర్ లేనివాటిలో 20 నుండి 40 ఉద్యోగులకు.

P. అసంఘటిత కార్మికుల కోసం సామాజిక భద్రత నిధి ఏర్పాటు, జరిమానాలు,కాంపౌండింగ్ ఫీజుల ద్వారా నిధి సమీకరణ. కాంట్రాక్ట్ కార్మికులకు ఆరోగ్యం, భద్రత వంటి సంక్షేమ సౌకర్యాలు యజమాని అందించాలి.

Q. కాంట్రాక్టర్ వేతనం చెల్లించకపోతే ప్రధాన యజమాని చెల్లించాలి.

R. సాధారణ పని సమయం రోజుకు 8 గంటలు, వారానికి 48 గంటలు. ఓవర్‌టైమ్ ఉద్యోగి అనుమతితో, డబుల్ రేటుతో చెల్లించాలి.

S. ఇన్స్పెక్టర్-కమ్-ఫెసిలిటేటర్ వ్యవస్థలో అధికారులు నియమాలు అమలు చేయించడంలో సహకరించే మార్గదర్శకులుగా పనిచేస్తారు.

**నూతన కార్మిక చట్టాల లాభాలు మరియు సవాళ్లు**

**లాభాలు**

**1. కార్మికులకు:** గిగ్ వర్కర్లకు, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత లభించడం అతిపెద్ద విజయం. నియామక పత్రం తప్పనిసరి చేయడం వల్ల ఉద్యోగ భద్రత పెరుగుతుంది. మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయి. ఫిక్స్‌డ్ టర్మ్ ఉద్యోగులకు ఏడాదికే గ్రాట్యుటీ రావడం గొప్ప వరం.

**2. యజమానులకు/పరిశ్రమలకు:** వివిధ రకాల రిజిస్ట్రేషన్ల బాధ తప్పింది. సాంకేతికత వాడకం వల్ల ఇన్‌స్పెక్టర్ రాజ్ తగ్గుతుంది.

**3. ప్రభుత్వానికి:** అసంఘటిత రంగ కార్మికుల డేటాబేస్ (e-Shram పోర్టల్ ద్వారా) అందుబాటులోకి రావడం వల్ల సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చవచ్చు.

**సవాళ్లు**

**1. లే-ఆఫ్ నిబంధనలు:** 300 మంది వరకు కార్మికులు ఉన్న సంస్థలకు ప్రభుత్వ అనుమతి లేకుండా లే-ఆఫ్ చేసే అధికారం ఇవ్వడం వల్ల ఉద్యోగ భద్రతపై ఆందోళన. దీనివల్ల హైర్ అండ్ ఫైర్ (Hire and Fire) విధానం పెరుగు తుందనే భయం ఉంది.

**2. అమలు తీరు:** చట్టాలు ఎంత బాగున్నా, వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థవంతంగా అమలు చేయడంపైనే ఫలితాలు ఆధారపడి ఉంటాయి. చాలా రాష్ట్రాలు ఇంకా నిబంధనలను (Rules) ఖరారు చేయాల్సి ఉంది.

కొత్త కార్మిక చట్టాల అమలు భారత కార్మిక రంగంలో ఒక కీలకమైన మార్పును సూచిస్తున్నాయి. కార్మికుల సంక్షేమాన్ని మరియు సంస్థల సమర్థతను సమతుల్యంగా ఉంచుతూ రూపొందించ బడ్డాయి. వీటి ద్వారా నిబంధనలు పాటించడం సులభమై, పనిప్రదేశ భద్రత మరియు ఆరోగ్య ప్రమాణాలు మెరుగుపడతాయి, అలాగే కార్మికుల అందరికి న్యాయమైన వేతనాల హామీ ఇవ్వబడుతుంది. ఈ సంస్కరణలు మొత్తం వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చి, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తాయి. ఫలితంగా దేశంలో ఉద్యోగ అవకాశాలు పెరగడంతో పాటు, ఆర్థిక వ్యవస్థ వృద్ధి దిశగా ముందుకు సాగుతుంది. మొత్తం మీద భారతదేశాన్ని ఆధునిక, సమగ్ర, స్థిరమైన కార్మిక వ్యవస్థ వైపు నడిపిస్తూ, కార్మికులకు మరియు పరిశ్రమలకు సమానమైన అవకాశాన్ని ఇస్తున్నాయి.

Parrepati Prashanth, 9505168369

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**డిసెంబరు 8 - డిసెంబరు 14**

- భారతదేశంపై అదనంగా విధించిన సుంకాన్ని ఎత్తివేయాలని అమెరికా చట్టసభ ప్రతినిధులు తీర్మానం చేపట్టారు.
- టైమ్ మ్యాగజైన్ 'ఆర్కిటెక్ట్స్ ఆఫ్ ఏఐ'ని 2025 సంవత్సరానికి పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపిక చేసింది. ఆలోచనతో కూడిన యంత్రాల యుగాన్ని అందించి, మానవాళిని ఆశ్చర్యపరిచినందుకు ఏఐ టెక్నాలజీ సృష్టికర్తలను 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా టైమ్ మ్యాగజైన్ పేర్కొన్నది.
- భారత్, చైనా, దక్షిణ కొరియా వంటి పలు దక్షిణాసియా దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా సుంకాల్ని పెంచే బిల్లుకు మెక్సికన్ సెనెట్ ఆమోదం తెలిపింది. కనీసం 5 శాతం నుంచి 50 శాతం వరకు దిగుమతి సుంకాల్ని పెంచుతారు.
- అమెరికా, భారత్, రష్యా, చైనా, జపాన్తో ఈ సీ5 కూటమిని ఏర్పాటు చేసే యోచనలో ట్రంప్ ఉన్నట్లు అమెరికన్ మీడియా సంస్థ 'పొలిటికో' పేర్కొంది.
- అవినీతికి వ్యతిరేకంగా యువత సాగించిన ఆందోళనలతోతన ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని రొసెన్ జెలియాజ్కోవ్ ప్రకటించారు.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రంప్ గోల్డ్ కార్డును అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్డు ఖరీదు 10 లక్షల డాలర్లు (దాదాపు రూ. 8.97 కోట్లు).
- క్రిప్టోకరెన్సీ టైకూన్ డూ క్వాన్‌కు అమెరికా కోర్టు 15 ఏళ్ల జైలుశిక్ష ఖరారు చేసింది.
- అఫ్ఘానిస్థాన్ పై పాక్ వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది.
- పాకిస్థాన్లో ప్రత్యేక సింధూ దేశ్ ఉద్యమం ఉధృతంగా మారుతున్నది.
- చైనా లోని వాణిజ్య నగరం షాంఘై లో అధునాతన కాన్సులేట్ భవనాన్ని భారత్ ప్రారంభించింది.
- యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆఫ్ చైనా మొదటి అనుబంధ దవాఖాన శాస్త్రవేత్తలు పార్కిన్సన్స్ వ్యాధికి మూల కణ చికిత్సను (స్టెమ్ సెల్ థెరపీ) కనిపెట్టారు.
- దక్షిణాఫ్రికాలో కొత్తగా నిర్మిస్తున్న న్యూ అహోబిలం ఆలయం కుప్పకూలి నలుగురు మరణించారు.

## రాష్ట్రీయం


**డిసెంబరు 8 - డిసెంబరు 14**

- కడప జిల్లా వినూత్న పథకాలు, ఇతర అభివృద్ధి పథకాలు వ్యూహాత్మక ప్రణాళికలో జాతీయ స్థాయిలో ఆకాంక్షిత జిల్లాల్లో ప్రథమ స్థానం సాధించింది.
- పొందూరు ఖాదీకి భౌగోళిక గుర్తింపు ప్రకటిస్తూ వాణిజ్య పరిశ్రమల శాఖ పరిధిలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీ అధికారిక పత్రాన్ని జారీ చేసింది. ఇప్పటివరకు బాస్మతి బియ్యం, డార్జిలింగ్ తేయాకు, కాంచీపురం పట్టుచీరలు, పోచంపల్లి చీరలు, మైసూరు పట్టు, కొండపల్లి, నిర్మల్ బొమ్మలు, మైసూర్ శాండల్ సబ్బు వంటి కొన్ని ఉత్పత్తులకు మాత్రమే జీఐ ఉంది.
- అర్జెంటీనా ఫుట్బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా హైదరాబాద్లోని ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ ఫుట్బాల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెస్సి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీమ్స్ మధ్య ఫ్రెండ్లీ మ్యాచ్ జరిగింది.
- ప్రపంచ బ్యాంకు ర్యాంప్ ప్రోగ్రాం లీగల్ కన్సల్టెంట్‌గా తెలంగాణకు చెందిన ఇంటర్నేషనల్ లాయర్ డాక్టర్ కరణం రాజేశ్ కుమార్ నియమితులయ్యారు.

## జాతీయం

**డిసెంబరు 8 - డిసెంబరు 14**

- అర్జెంటీనా ఫుట్బాల్ స్టార్ ప్లేయర్ లియోనల్ మెస్సి గోట్ ఇండియా టూర్‌లో భాగంగా భారత్ వచ్చాడు. కోల్కతా సాల్ట్ లేక్ స్టేడియంలో ఏర్పాటు చేసిన70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని మెస్సీ ప్రారంభించారు. కోల్కతాతో పాటు హైదరాబాద్, ముంబై, ఢిల్లీల్లోనూ మెస్సి పర్యటించాడు. మెస్సీ కార్యక్రమం 15 నిమిషాల్లోపే ముగియడంతో ఆగ్రహించిన అభిమానులు సాల్టేక్ స్టేడియంలో విధ్వంసం సృష్టించారు. నిర్వహణ లోపం కారణంగా ఉద్రిక్తతలకు దారితీసిన ఈ ఘటనపై సీఎం మమతా బెనర్జీ మెస్సీ, అతడి అభిమానులకు ఎక్స్ వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు.
- కేంద్ర మాజీ మంత్రి, పంజాబ్ మాజీ గవర్నర్ శివ్రాజ్ పాటిల్ కన్ను మూశారు.
- టైప్ 2 డయాబెటిస్, స్థూలకాయాన్ని తగ్గించే ఓజెంపిక్ డ్రగ్‌ను డానిష్ ఫార్మా సంస్థ నోవో నోర్డిస్క్ భారత్లో అందుబాటులోకి తెచ్చింది
- మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకానికి 'పూజ్య బాపు రోజ్గార్ యోజన' గా పేరు మార్చారు. పనిదినాలను 100 రోజుల నుంచి 120 రోజులకు పెంచారు. ఈ పథకం కింద ఒకరోజు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి పెంచారు.
- దేశవ్యాప్తంగా జనగణకు కేంద్రం రూ.11, 718 కోట్లు కేటాయించింది. 2027 ఫిబ్రవరిలో రెండు విడతలుగా జనగణన మొదలు కానుంది.




- బీమా రంగంలో వంద శాతం విదేశీ పెట్టుబడులకు కేంద్రంఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఇది 74శాతం
- భారత దేశపు తొలి మానవ సహిత సముద్ర గర్భ పరిశోధక వాహనం (సబ్మెర్సిబుల్) మత్స్య 6000ను ఆవిష్కరించారు.
- దేశీయంగా తయారైన తొలి హైడ్రోజన్తో నడిచే ఓడ వారణాసిలో జలప్రవేశం చేసింది.
- ఇథనాల్ కలిసిన పెట్రోల్ రైతులకు లాభదాయకమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు.
- దీపావళికి యునెస్కో గుర్తింపు లభించింది.
- మహారాష్ట్ర బొరాటే ప్రాంతానికి చెందిన మూడు అడుగుల బర్రె (పేరు రాధ) గిన్నిస్ వరల్డ్ రికార్డ్లో చోటుదక్కించుకుంది.
- భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది.
- దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు మ్యాచ్ల హాకీ టెస్టు సిరీస్‌ను భారత జట్టు 2-0తో గెలుచుకుంది.
- ప్రతిష్టాత్మక హాకీ జూనియర్ ప్రపంచకప్లో భారత్‌కు కాంస్యం దక్కింది.
- బ్యాంకుల్లో ఎవరూ క్లెయిమ్ చేసుకోని సుమారు రూ.190 కోట్ల డిపాజిట్లను వాటి అసలు డిపాజిట్‌దారులకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం 'యువర్ క్యాపిటల్, యువర్ రైట్' పేరిట ఓ దేశవ్యాప్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు
- భారత్‌లో యాపిల్ తన 5వ రిటైల్ స్టోర్‌ను నోయిడాలో ప్రారంభించింది. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, బెంగళూరు, పూణెలో రిటైల్ స్టోర్ల ను యాపిల్ తెరిచింది.
- ఆర్థిక ఆవిష్కరణలపై రూపొందిన 'ఫోర్బ్స్ అండర్-30' జాబితాలో భారత సంతతికి చెందిన అర్కిన్ గుప్తాకు స్థానం దక్కింది.
- బాలీవుడ్ సూపర్‌స్టార్ షారూక్‌ఖాన్ ను ఈ ఏడాది అత్యంతస్టైలిష్ వ్యక్తుల్లో ఒకరిగా 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొన్నది.










## విద్య, ఉద్యోగ సమాచారం




### ఇంటర్ పరీక్షా విధానంలో మార్పులు

ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ బోర్డు కొత్త సిలబస్‌కు అనుగుణంగా పరీక్షా విధానంలోనూ భారీగా మార్పులు చేసింది. 2026 ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్లో సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, చరిత్ర, ఎకనామిక్స్, కామర్స్, సివిక్స్ సిలబస్లో ఈ ఏడాది మార్పులు చేశారు. ఈ సబ్జెక్టుల్లో ప్రతి పేపరుకు 100 మార్కులకు పరీక్షలు ఉంటాయి. ఒక్క మార్కు ప్రశ్నల విధానం ప్రవేశపెట్టారు. పరీక్షలు రాసేందుకు జవాబుల బుక్లెట్ను కూడా 32 పేజీలకు పెంచారు. సిలబస్ మారని సబ్జెక్టులకు మాత్రం 24 పేజీల బుక్లెట్నే ఇస్తున్నారు. ఒక్కో పరీక్షకు కనీసం 2 రోజుల వ్యవధి ఉండేలా టైంటేబుల్ రూపొందించారు. ఫస్ట్ ఇయర్ ఇంటర్ పరీక్షల్లో మాత్రమే ఈ మార్పులు చేశారు. సెకండ్ ఇయర్ పరీక్షలు మాత్రం ఈ ఏడాదికి పాత విధానంలోనే జరుగుతాయి. ప్రస్తుతం ఇంటర్మీడియట్లో సైన్స్ గ్రూపుల్లో రెండు లాంగ్వేజెలు, నాలుగు మెయిన్సబ్జెక్టులతో కలిపి మొత్తం 6 సబ్జెక్టులకు పరీక్షలు జరుగుతున్నాయి. ఆర్ట్స్ గ్రూపుల్లో 2 లాంగ్వేజెస్, 3 మెయిన్ సబ్జెక్టులతో కలిపి మొత్తం 5 సబ్జెక్టులకు పరీక్షలు ఉన్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని గ్రూపులకు 5 సబ్జెక్టుల విధానం అమల్లోకి తెచ్చారు. ఇందులో ఒక లాంగ్వేజ్, 4 మెయిన్ సబ్జెక్టులు ఉంటాయి. ఇందులో ఇంగ్లిష్ తప్పనిసరి. రెండో లాంగ్వేజ్‌ను ఆరో సబ్జెక్టుగా ఎలక్టివ్‌గా మార్చారు. అంటే లాంగ్వేజ్ లేదా 23 మెయిన్ సబ్జెక్టుల్లో ఏదైనా ఒకటి ఎంచుకోవచ్చు. విద్యార్థులు మొదటి 5 సబ్జెక్టుల్లో ఒకటి ఫెయిలై ఆరో సబ్జెక్టు పాసైతే అప్పుడు ఆరో సబ్జెక్టును మెయిన్ సబ్జెక్టుగా పరిగణిస్తారు. అయితే 6వ సబ్జెక్టును



పరిగణనలోకి తీసుకోవాలంటే ఇంగ్లిష్ తప్పనిసరిగా పాసవ్వాలి. మ్యాథ్స్లో ఏ, బి పేపర్లకు బదులు ఒక్క పేపర్ మాత్రమే ఉంటుంది. బైపీసీలో బోటనీ, జువాలజీ సబ్జెక్టులను కలిపి 'బయాలజీ' ఒక్క పేపర్ ఇవ్వనున్నారు. జవాబులు రాసే బుక్లెట్స్ రెండింటికీ వేర్వేరుగా ఇస్తారు. ఆర్ట్స్లో సీఈసీ, హెచ్ఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో 26 కాంబినేషన్లు ఉంటాయి. ఇందులో విద్యార్థులు తమకు నచ్చిన కాంబినేషన్ను ఎంచుకోవచ్చు. ఇలా ఇంటర్ ఫస్ట్ ఇయర్లో ప్రతి సబ్జెక్టు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. అయితే ఇందులో సైన్స్ సబ్జెక్టులైన ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ సబ్జెక్టులకు 85 మార్కుల చొప్పున రాత పరీక్ష ఉంటుంది. రెండో ఏడాది పరీక్షల్లో ప్రాక్టికల్స్ 30 మార్కులకు ఉంటాయి. ప్రతి పేపర్లో ఉత్తీర్ణతకు 100 మార్కులకు 35 మార్కులు సాధించాలి. 85 మార్కుల పేపర్లకు 29 మార్కులు వస్తేచాలు. సైన్స్ ప్రాక్టికల్స్ రెండేళ్లలో 30 మార్కులకు గాను 11 మార్కులు సాధించాలి. ఈసారి పరీక్షల్లో 1, 2, 4, 5, 8, 16 మార్కుల ప్రశ్నలు ఉన్నాయి. అర మార్కు, ఒక్క మార్కు ప్రశ్నలకు తప్ప మిగిలిన వాటికి ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి.

### RRB 2026 జాబ్ క్యాలండర్

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ (RRB) 2026 సంవత్సరానికి ఉద్యోగాల భర్తీకి సంబంధించిన జాబ్ క్యాలండర్ విడుదల చేసింది. ఈ జాబ్ క్యాలండర్ ప్రకారం వచ్చే ఏడాది వివిధ నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.

- ఫిబ్రవరి 2026లో అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులకు నోటిఫికేషన్
- మార్చి 2026లో- టెక్నీషియన్, సెక్షన్ కంట్రోల్ పోస్టులకు నోటిఫికేషన్
- ఏప్రిల్ 2026లో సెక్షన్ కంట్రోలర్ పోస్టులకు నోటిఫికేషన్
- జూలై 2026లో పారామెడికల్ స్టాఫ్తో పాటు జూనియర్ ఇంజనీర్ పోస్టులకు నోటిఫికేషన్
- ఆగస్టు 2026లో నాన్-టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ పోస్టులకు నోటిఫికేషన్
- సెప్టెంబర్ 2026లో మినిస్టీరియల్ అండ్ ఐసోలేటెడ్ కేటగిరీ పోస్టులకు నోటిఫికేషన్
- అక్టోబర్ 2026లో లెవల్ 1 గ్రూప్-డీ పోస్టులకు నోటిఫికేషన్.

### టెన్త్ అర్హతతో 25,487 కానిస్టేబుల్ ఉద్యోగాలు
### తెలుగు రాష్ట్రాల్లో 1105 ఉద్యోగాలు..

కేంద్ర సాయుధ దళాల్లో కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2026 సంవత్సరానికి మొత్తం 25,487 కానిస్టేబుల్ ఉద్యోగాలను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనుంది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 1,105 వరకు ఖాళీలు ఉన్నాయి. తెలంగాణతో పురుషులకు పోస్టులు 455, మహిళలకు పోస్టులు 39 ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లో పురుషులకు పోస్టులు 564, మహిళలకు పోస్టులు 47 ఉన్నాయి. 10వ తరగతి అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా డిసెంబర్ 31, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్లైన్ రాత పరీక్ష పీఈటీ/పీఎస్టీ, వైద్య పరీక్షలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా తుది ఎంపిక జరుగుతుంది. కంప్యూటర్ ఆధారిత పరీక్షలు 2026 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ మధ్య జరిగే అవకాశం ఉంది.

ఇతర వివరాలకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ అధికారిక వెబ్సైట్ https://ssc.gov.in/ చూడండి.